స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## సుప్రీం కొలీజియంలోకి జస్టిస్ పీఎస్ నరసింహ జస్టిస్ జె.కె. మహేశ్వరి

- పదవీ విరమణతో చోటు



2



| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 40 | సోమవారం, 29 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 40 | MONDAY, JUNE 29, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



# ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన తథ్యం

## తెలంగాణ కోసం ఎవరేం చేశారో శాసనసభలోనే తేల్చుకుందాం

- కాలుష్యంతో ప్రజలు అనుభవిస్తున్న గోస చూస్తున్నాం
- కలెక్షన్లు, ఎలక్షన్లు, సెలక్షన్లే బీఆర్ఎస్ చేసిన త్యాగాలు
- భార్యాభర్తల ఫోన్లు విన్నవారిని చెప్పులతో కొట్టాలా? వద్దా?
- బావ బావమరిది తోడేళ్లలా తెలంగాణపై పడి తిరుగుతున్నారు
- బీఆర్ఎస్ నేతల ఒంటినిండా విషం.. మూసీ కన్నా కంపు
- ప్రజా ప్రభుత్వం కావాలా? పాపాల భైరవుడి పాలన కావాలా?
- 2034 వరకు కాంగ్రెస్సే రాష్ట్రంలో అధికారంలో ఉంటుంది
- నల్లగొండ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 13,006 కోట్లతో హ్యామ్ రోడ్ల పథకానికి కనగల్‌లో శంకుస్థాపన



**నల్లగొండ, జూన్ 28 (వార్త వేదిక సూర్య):**

మూసీ ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడ్డా, ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ ప్రభుత్వం వెనక్కి తగ్గబోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అడ్డొచ్చిన వారిని మూసీలో వేసి తొక్కి మరీ ప్రక్షాళన చేసి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యంతో ప్రజలు ఎంత గోస అనుభవిస్తున్నారో చూస్తున్నామని తెలిపారు. ప్రధాని మోదీ.. సబర్మతి నదిని, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి.. యమునా నదిని ప్రక్షాళన చేసిన దానికంటే గొప్పగా మూసీని ప్రక్షాళించి ప్రపంచ దేశాల నుంచి ఇక్కడకు వచ్చి చూసి వెళ్లేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా రూ.13,006.27 కోట్లతో చేపట్టిన హ్యామ్ రోడ్ల పథకానికి ఆదివారం నల్లగొండ జిల్లా కనగల్ వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ పథకానికి సంబంధించి అక్కడ ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించారు. అక్కడి నుంచి నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ రూ.83 కోట్లతో చేపట్టిన తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని ఎన్‌జీ కాలేజీ మైదానంలో జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీపై విమర్శలు చేశారు. ''రెండున్నరేళ్లలో రేవంత్‌రెడ్డి ఏం తెచ్చారు, ఏం చేశారు అని అడుగుతున్నారు. వారికి సవాల్ విసురుతున్నా. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, పన్నెండేళ్ల కేంద్రంలోని బీజేపీ పాలన, రెండున్నరేళ్ల మా ప్రజాపాలనపై అసెంబ్లీ, మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రత్యేకంగా చర్చిద్దాం. తెలంగాణ ప్రజలకు ఎవరం ఏం చేశామో తేలుద్దాం'' అని సీఎం రేవంత్ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నేతలు పదే పదే త్యాగాలు చేశామని, తమ త్యాగాల పునాదుల మీద రాష్ట్రం ఏర్పాటైందని చెబుతున్నారని, అసలు త్యాగాలు ఎవరివని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ''రాజీనామాలు, కలెక్షన్లు, సెలక్షన్లు, ఎలక్షన్లతో పబ్బం గడిపిన మీది త్యాగమైతే.. తెలంగాణ తొలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే తప్ప పదవులు చేపట్టబోనని ప్రతిన బూనిన కొండా లక్ష్మణ్‌బాపూజీ త్యాగం ఏమవుతుంది? మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి, తన ఆరోగ్యాన్ని పణంగా పెట్టి నల్లగొండ గడ్డపై ఆమరణ దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్యాగం ఏమవుతుంది? రూ.100తో పెట్రోల్ తెచ్చుకుని, అర్ధరూపాయి పెట్టి అగ్గిపెట్టె తెచ్చుకోలేని అగ్గిపెట్టెరావుది త్యాగమా? లేక ఒంటి నిండా మంట పెట్టుకుని నిలువునా దహించుకుపోయిన అమరుడు శ్రీకాంతాచారిది త్యాగమా? మీవి త్యాగాలైతే.. కానిస్టేబుల్ కిష్టయ్య, ఇషాన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, యాదయ్య చేసినవి ఏమవుతాయి?'' అని రేవంత్ నిలదీశారు. రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం సృష్టించిందని ఆరోపించారు. రూ.60 వేల కోట్ల నుంచి రూ.8 లక్షల కోట్లకు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. బావ, బావమరిది (హరీశ్‌రావు, కేటీఆర్‌ను ఉద్దేశించి) తోడేళ్లలా తెలంగాణ మీద పడి తిరుగుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలెవరూ మళ్లీ వారు రావాలని కోరుకోవడం లేదని, వారి కుటుంబం, వారి దోపిడీకి, దొంగతనాలకు అండగా ఉన్నవారే మళ్లీ వారి పాలన రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు మాత్రం వారిని శాశ్వతంగా సామాజిక బహిష్కరణ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని నల్లగొండ గడ్డమీద నుంచి వేలాది మంది చెబుతున్నారని, వాళ్లను ఉప్పుపాతర వేశామని చెబుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఆ పార్టీ నేతలు ఒంటి నిండా విషం నింపుకొని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మూసీ నది కాలుష్యం కంటే వారి కడుపులోనే ఎక్కువ కంపు ఉందన్నారు. మిగతా 2లో..





# ‘కాళేశ్వరం’తో కొల్లగొట్టారు

- గత సర్కారు దాన్ని ఏటీఎంలా వాడుకుంది.. ప్రస్తుత సర్కారు కప్పిపుచ్చే యత్నం చేస్తోంది
- అవినీతిపరుల నల్లముఖాల్ని బయటకు తెస్తాం
- రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ
- బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- ప్రధాని మోదీ పాలనపై రెండు గ్రంథాల ఆవిష్కరణ
- శంషాబాద్ ఊట్‌పల్లిలో పార్టీ ఆఫీసు ప్రారంభం
- 3 కార్పొరేషన్లలో కాషాయ జెండా ఎగురుతుంది
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు
- రాష్ట్రంలోనూ బెంగాల్ ఫలితాలు: ఈటల రాజేందర్

**హైదరాబాద్, జూన్ 28 (వార్త వేదిక సూర్య):**

రాష్ట్రంలో గత (కేసీఆర్) సర్కారు కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుందని.. మేడిగడ్డ పేరుతో ప్రజల సొమ్ము నీళ్లపాలు చేసిందని.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు. ప్రజల కష్టార్జితాన్ని భారీగా దుర్వినియోగం చేసిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. అవినీతిపరుల నల్ల ముఖాన్ని తాము బయటికి తెస్తామని.. కాళేశ్వరం దోషులకు శిక్ష పడేంతవరకూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర మిగతా 2లో..

# బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు థాంక్స్

- పశ్చిమాసియా సంక్షోభ సమయంలో.. ప్రజలు నా విజ్ఞప్తులను మన్నించారు
- దేశ ప్రజల ఈ ఐక్యతే భారత్ బలం..
- ‘మన్ కీ బాత్’లో ప్రధాని
- మోదీ హిందూ మహాసముద్రం మనందరి ఇల్లు..
- సీషెల్స్‌లో భారత్ మహాసాగర్ సంకల్పం
- ప్రధాని మోడీకి ‘గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరిజన్’ గౌరవం

**న్యూఢిల్లీ, జూన్ 28:** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా తాను చేసిన విజ్ఞప్తిని మన్నించి.. దేశ ప్రయోజనాల కోసం బంగారం కొనుగోళ్లు తగ్గించుకున్న ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ‘మన్ కీ బాత్’ 135వ ఎపిసోడ్‌లో భాగంగా ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. వివాహాలు వంటి వేడుకల్లో కూడా బంగారం కొనకుండా ప్రజలు పాత బంగారాన్నే పునర్వినియోగిస్తూ దేశభక్తిని చాటుతున్నారంటూ కొనియాడారు. మిగతా 2లో..



# స్పీకర్ ధృతరాష్ట్రుడు

## రేవంత్ చేసే దుర్మార్గాలు ఆయనకు కనబడట్లేదు: కేటీఆర్

**వికారాబాద్, జూన్ 28 (వార్త వేదిక సూర్య):**

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ధృతరాష్ట్రుడు అయ్యారని, ధుర్యోధనుడు సీఎం రేవంత్ రెడ్డి చేసే దుర్మార్గాలు ఆయనకు కనబడడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పుత్ర ప్రేమతో ఆయన కళ్లు మూసుకుపోయాయని అన్నారు. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారని, ఒకరైతే పార్టీ మారి కాంగ్రెస్ బీఫారం మీద పార్లమెంట్‌కు కూడా పోటీ చేశారని, ఇవన్నీ స్పీకర్‌కు కనిపించడం లేదన్నారు. చివరకు ఆయనకు వికారాబాద్ రోడ్లపై ఉన్న గుంతలు కూడా కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం స్థానిక గౌలికార్ నర్సింగ్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ‘సర్’ ప్రక్రియపై నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.



శిశుపాలుడి వంద తప్పులను శ్రీకృష్ణుడు లెక్కపెట్టినట్లు కాంగ్రెస్ వాళ్ల తప్పులను కూడా లెక్కపెడుతున్నామని, టైం దగ్గర పడిందని, వారి ఖేల్ ఖతమ్, దుకాణం బంద్ అయ్యే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం గ్యారెంటీ అని, 2028 నవంబర్, డిసెంబర్ నెలల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం పక్కా అని చెప్పారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు!

- వాణిజ్య నౌకలపై దాడికి ప్రతిగా ఇరాన్‌పై అమెరికా దాడులు
- ఖెష్మ్ దీవి, హోర్ముజ్ తీరప్రాంతంలోని పట్టణాలపై బాంబులు
- దీటుగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్
- కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులు
- ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తా: అమెరికా అధ్యక్షుడు ట్రంప్
- మా జోలికి వస్తే నరకం చూపిస్తాం: ట్రంప్‌కు ఇరాన్ హెచ్చరిక



**వాషింగ్టన్/టెహ్రాన్/న్యూఢిల్లీ, జూన్ 28:** పశ్చిమాసియాను మళ్లీ యుద్ధమే ఘాలు కమ్ముకుంటున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందానికి పురిట్లోనే గండి పడింది. శనివారం మొదలైన పరస్పర దాడులు ఆదివారం మరింత ఉధృతమయ్యాయి. దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ దీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గ దర్శకాలకు విరుద్ధంగా మిగతా 2లో..



# దమ్ముంటే ముందస్తు ఎన్నికలకు రా!

- ఎవరి సత్తా ఏమిటో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం
- సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్

2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
29 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 40
Follow:

## బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు థాంక్స్

(మొదటి పేజీ తరువాయి)

విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకోవడం, కార్ పూలింగ్, మెట్రో ప్రయాణాల ద్వారా ఇంధనాన్ని ఆదా చేయడం, రైతులు రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని అవలంబించడం వంటి ప్రజా భాగస్వామ్య శక్తే అంతర్జాతీయ సంక్షోభ సమయాల్లో భారతదేశాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రక్షణ రంగంలో జూన్ నెలలో సాధించిన విజయాలు ప్రతి పౌరుడికీ గర్వకారణమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంతో పాటు, అహ్మదాబాద్‌లో జరిగిన 'ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్'లో 102 స్వర్ణాలు సహా 114 పతకాలు సాధించి భారత్ అగ్రస్థానంలో నిలవడంపై క్రీడాకారులను ప్రధాని అభినందించారు. హిందూ మహా సముద్రాన్ని అవకాశాల సముద్రంగా మార్చడమే లక్ష్యంగా సీషెల్స్‌తో కలిసి పని చేస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్ వెళ్లిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ, ఉన్నతాధికారులతో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆదివారం ఉదయం చర్చించారు. అనంతరం ఓ ప్రత్యేక కార్యక్రమంలో సీషెల్స్ ప్రభుత్వం ప్రధాని మోదీకి ''గార్డియన్ ఆఫ్ ద బ్లూ హారిజన్'' పురస్కారాన్ని ఇచ్చి గౌరవించింది. పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి చెందుతున్న ద్వీప దేశాలకు ప్రధాని మోదీ అందిస్తున్న సహకారానికి గుర్తింపుగా సీషెల్స్ అధ్యక్షుడు ప్యాట్రిక్ ఆ పురస్కారాన్ని అందజేశారు.

### ప్రధాని మోడీకి 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' గౌరవం

విక్టోరియా(సీషెల్స్), జూన్ 28: సీషెల్స్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, హిందూ మహాసముద్ర ప్రాంతంపై తనదైన ముద్ర వేశారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, ఆయన కీలకమైన మహాసాగర్ (MAHASAGAR) సంకల్పాన్ని ముందుకు తీసుకొచ్చారు. భారత్-సీషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు, సీషెల్స్ స్వాతంత్ర్యం పొంది 50 ఏళ్లు పూర్తవుతున్న తరుణంలో ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ చరిత్రాత్మక సందర్భంలో ప్రధాని మోదీకి సీషెల్స్ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం చేసింది. హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని మనందరి ఇల్లు అని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ ప్రాంతపు భద్రత, సుస్థిరత, అభివృద్ధి కేవలం ఒక్క దేశానికే పరిమితం కాకుండా, అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. మహాసాగర్ చొరవ ద్వారా ఈ ప్రాంతాన్ని అవకాశాల సముద్రంగా మార్చాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో ప్రధాని మోదీ కనబరిచిన చొరవకు గాను, సీషెల్స్ ప్రభుత్వం ఆయనను తమ దేశ అత్యున్నత పురస్కారమైన గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్‌తో సత్కరించింది. ఈ పురస్కారాన్ని స్వీకరించిన ప్రధాని, దీనిని వాతావరణ మార్పులతో పోరాడుతున్న ప్రపంచ దేశాలకు అంకితం చేశారు. సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ ప్యాట్రిక్ హెర్మినీ మాట్లాడుతూ, ఈ పర్యటన ఇరు దేశాల సంబంధాల్లో ఒక మైలురాయి అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు వృత్తి విద్యా శిక్షణ అందించడం ద్వారా వారి సామర్థ్యాన్ని పెంచేందుకు భారత్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. భారత్, సీషెల్స్ మధ్య స్నేహం, నమ్మకం, సహకారం అనే పునాదులపై నిర్మితమైన ఈ బంధం, భవిష్యత్తులో ఈస్ట్ ఆఫ్రికా ప్రాంతంతో భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## దమ్ముంటే ముందస్తు ఎన్నికలకు రా!

సిద్దిపేట, జూన్ 28 (వార్త వేదిక సూర్య): ''ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేవ ఉంటే, దమ్ముంటే ఇప్పుడే అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు రావాలి. ఎవరి సత్తా ఏమిటో ప్రజాక్షేత్రంలోనే చూసుకుందాం'' అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. సీఎం హోదాలో ఉండి పాలన గాలికొదిలేసి, తన ఎత్తు, రూపం గురించి దిగజారి మాట్లాడటం రేవంత్‌రెడ్డికే చెల్లిందని మండిపడ్డారు. హరీశ్‌రావు ఆదివారం సిద్దిపేటలో జరిగిన బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ సభలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. కర్ణాటకలో ముగ్గురు సీఎంల మీటింగ్‌పై, కృష్ణా-గోదావరి జలాల్లో తెలంగాణ హక్కుల రక్షణపై నేను ప్రశ్నిస్తే.. రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేక నల్లగొండ వెళ్లి పరుష పదజాలంతో తిడుతూ తప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తాను, జగదీశ్‌రెడ్డి పొట్టిగా ఉన్నా ప్రజలకు సేవ చేయడంలో పొడుగ్గానే ఉన్నామని, రేవంత్ బుద్ధి, ఆలోచనలు పొట్టివి కాబట్టే అలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

# ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన తథ్యం

(మొదటి పేజీ తరువాయి)

''ఈ సభకు వేలాది మంది ఆడబిడ్డలు వారికి నేను పండగకు సారె పంపిన చీరలు కట్టుకొని సంతోషంగా వచ్చారు. కానీ, బీఆర్ఎస్ వాళ్లు వారి మొదటి ఐదేళ్ల పాలనలో ఒక్క ఆడబిడ్డకైనా మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. పేదలంటే గుర్తింపుగా ఉండే రేషన్‌కార్డు అడిగితే జైళ్లలో పెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక లక్షలాది మంది పేదలకు రేషన్‌కార్డులు ఇచ్చాం. ఆనాడు పేదలకు రేషన్ బియ్యం ఇస్తే బర్రెలకో, లేక తిరిగి వ్యాపారులకో ఇవ్వాల్సి వచ్చేది. కానీ, మా ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ సన్నబియ్యం ఇవ్వాలనే సంకల్పంతో ఏడాదికి రూ.16 వేల కోట్లు వెచ్చించి 3.28 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తున్నాం. ఇక ఇందిరమ్మ ఇళ్లపథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇళ్లను అందజేశాం. గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల్లో కేసీఆర్, జన్వాడలో వంద ఎకరాల్లో కేటీఆర్, మొయినాబాద్‌లో 50 ఎకరాల్లో హరీశ్‌రావు, శంకర్‌పల్లిలో 20ఎకరాల్లో కవిత ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారే తప్ప.. ఏనాడూ పేదల గురించి ఆలోచించలేదు''అని ధ్వజమెత్తారు.

### పాపాల భైరవుడి పాలన రావాలని ప్రయత్నాలు..

రాష్ట్రంలో ప్రజాపాలన పోవాలని, పాపాల భైరవుడి పాలన రావాలని బిల్లా, రంగాలు ఊరూరా తిరిగి ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే ప్రజాపాలన ఎందుకు పోవాలంటూ ప్రజలే వారిని ప్రశ్నించాలని సూచించారు. ''వందేళ్లలో కులగణన చేయకపోతే, తమ ప్రభుత్వంలో జనగణనలోనే కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చినందుకు మా ప్రభుత్వం పోవాలా? 30 నెలల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినందుకా? 30 నెలల్లో 1.56 లక్షల కోట్లు వెచ్చించి రుణమాఫీ, రైతుభరోసా, బోనస్ అందించి వ్యవసాయాన్ని పండగ అని నిరూపించినందుకా? స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పినందుకు, పాలిటెక్నిక్ కాలేజీలను పునరుద్ధరించినందుకు, మీరు వదిలేసిన ఎస్ఎల్‌బీసీని మళ్లీ పూర్తిచేసి నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పనిచేస్తున్నందుకా? పేదలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నందుకా? 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ అందిస్తుందుకు ప్రజా ప్రభుత్వం పోవాలా?'' అని ప్రశ్నించారు. అధికారుల ఫోన్లు, రాజకీయ నేతల ఫోన్లు మాత్రమే కాకుండా భార్యాభర్తల ఫోన్లను ఫాంహౌస్‌లలో కూర్చుని విన్నవారిని రబ్బరు చెప్పులతో కొట్టాలో వద్దో ప్రజలే చెప్పాలని సీఎం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్లు ఖర్చుపెడితే.. అది మూడేళ్లలోనే కూలిపోయి కూలేశ్వరం అయిందని విమర్శించారు. అప్పటి గవర్నర్‌కు మాయమాటలు చెప్పి కాళేశ్వరరావు అని పిలిపించుకున్న హరీశ్‌రావు ఇప్పుడు అది కూలిపోతే ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఫాంహౌస్‌లోని శుక్రాచార్యుడు, మారీచుడు, సుభాహు మాదిరి బీఆర్ఎస్ నేతలు మారిపోయారని, నిజం మాట్లాడితే వారి తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం ఉందన్నారు. అందుకే అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు.

### హామ్‌లో గ్రామీణ రోడ్ల నిర్మాణం.. జూలైలో టెండర్లు పూర్తి!

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'హామ్' పద్ధతిలో చేపట్టే ఈ రోడ్ల నిర్మాణానికి.. జూలైలో టెండర్ల ప్రక్రియ పూర్తిచేయనుంది. మొదటిదశలో భాగంగా 6,294.81కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 7,449 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 2,162రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించింది. ఈ పనులను మొత్తం 17 ప్యాకేజీలుగా విభజించి టెండర్లను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే బిడ్ల పరిశీలన పూర్తి చేసి, 14 ప్యాకేజీలకు సంబంధించిన లెటర్ ఆఫ్ అవార్డ్స్(ఎల్‌వోఏ) జారీ చేశారు.

### 75వేల కోట్లతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్రంలో దాదాపు రూ.75వేల కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామని రహదారులు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత అంతేస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డి పేదల కోసం పని చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి ఇప్పటివరకు ఒక్కరోజు కూడా విరామం లేకుండా పని చేస్తున్నారని వివరించారు. ఈ రోడ్ల ఏర్పాటుతో కేవలం రహదారులే కాదని, ఆయా ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. త్వరలోనే ఎయిర్‌పోర్ట్ నుంచి ఉమ్మడి రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల మీదుగా ఏపీలోని బందర్‌పోర్టు వరకు 12లైన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి వస్తుందన్నారు. ఆ రహదారి పక్కనే బుల్లెట్‌ట్రైన్ రూట్ కూడా ఏర్పాటవుతుందని వివరించారు. ఏ రాష్ట్రంలో లేని రీతిలో హ్యామ్‌రోడ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం ద్వారా కాంట్రాక్టు సంస్థలే 15 ఏళ్ల పాటు రహదారులను నిర్వహిస్తాయని తెలిపారు. టెండర్లు ఓపెన్ చేయకుండానే బీఆర్ఎస్ నేతలు స్కామ్ జరిగిందని దుష్ప్రచారం చేశారని, తాము మంచి చేస్తుంటే కాళ్లల్లో కట్టెలు పెట్టేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం పేరుతో వారు దోచుకున్నట్లే అందరూ ఉంటారని భావిస్తున్నారని విమర్శించారు. పచ్చకామెర్లున్న వారికి లోకమంతా పచ్చగా కనబడ్డట్లు, హరీశ్‌రావు అన్ని పథకాల్లో స్కాములే కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నేతలు ఏం చేశారో జనానికి తెలుసునన్నారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడం కోసం తాము కష్టపడుతుంటే, బీఆర్ఎస్ వాళ్ల కళ్లుమండుతున్నాయని కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో వంద సీట్లు గెలవబోతున్నామని, దానికి తామంతా కష్టపడి పనిచేస్తామని పేర్కొన్నారు.

### 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే..

రాష్ట్రంలో 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తామిచ్చిన హామీలే కాకుండా.. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శంగా నిలుపుతామని, తమకు ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఆనాడు వైఎస్ఆర్ ప్రభుత్వంలో నల్లగొండ గడ్డ నుంచి జానారెడ్డి, కోమటిరెడ్డి పట్టుబట్టి ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని సాధించారని, వారి హయాంలోనే 34 కిలోమీటర్ల సొరంగం తవ్వించారని సీఎం తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో మిగిలిన పది కిలోమీటర్ల సొరంగం తవ్వించకుండా ప్రాజెక్టును గాలికొదిలేసి నల్లగొండ బిడ్డల ఉసురుపోసుకున్నారని విమర్శించారు. తాము ఈ టర్మ్‌లోనే ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తిచేసి నల్లగొండను సస్యశ్యామలం చేస్తామన్నారు. తులసివనంలో గంజాయి మొక్కలాగా సూర్యాపేటలో ఒక జానెడోడు మిగిలాడని, ఇకపై ఆ జానెడోడిని కూడా మొలవనివ్వబోమని ప్రజలు చెబుతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# 'కాళేశ్వరం'తో కొల్లగొట్టారు

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనకు వచ్చిన నితిన్ నబీన్.. ఆదివారం ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజల మద్దతుతో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గెలిపించేందుకు సిద్ధమవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని మొదటి నుంచి చివరి వరకు ఎదిరించి పోరాడింది భారతీయ జనతా పార్టీయేనని.. కానీ కొన్ని పొరపాట్ల వలన ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. రాష్ట్ర యువతను మోసం చేసిందని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ చేసిన ఈ మోసాన్ని.. బీజేపీ యువ కార్యకర్తలు ప్రజలకు బలంగా వివరించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి బీజేపీ కార్యకర్తా 2028 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సన్నద్ధం కావాలని నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికీ వెళ్లాలని.. ప్రతి కుటుంబాన్నీ చేరుకోవాలని.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పార్టీ విధానాలను వివరించాలని సూచించారు. అలాగే.. ప్రతి ఓటరునూ సంప్రదించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరూ ఓటరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని చెప్పారు. కేంద్ర పథకాల లబ్ధిదారులందరినీ కలుసుకుని వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సమాజంలోని ప్రతి వర్గంతో అనుబంధం పెంచుకోవాలని.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. ''త్వరలో జీహెచ్ఎంసీతో పాటు ఇతర స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. భాగ్యనగరాన్ని సరైన దిశలో నడిపించగలిగేది, ప్రజల ఆశలను నెరవేర్చగలిగేది బీజేపీ మాత్రమే. భాగ్యనగర భవిష్యత్తును మార్చాలంటే మనం ప్రజల మధ్యకు మరింత బలంగా వెళ్లాలి'' అన్నారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుతో పోటీ చేసే ప్రతి అభ్యర్థినీ గెలిపించాలన్నారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం ఊట్‌పల్లిలో బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నితిన్ నబీన్.. పశ్చిమబెంగాల్ తరహాలోనే ఈసారి తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్చువల్ విధానంలో తొమ్మిది జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. బీజేపీ ఆవిర్భావ సమయంలో దేశవ్యాప్తంగా గెలుచుకున్న రెండు సీట్లలో ఒకటి తెలంగాణ నుంచి ఉండటం ఎంతో గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషిస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ తెలంగాణలోనూ వ్యూహాలు రచిస్తారని వెల్లడించారు. కాగా.. రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్, సీనియర్ బీజేపీ నాయకుడు వకుళాభరణం కృష్ణ మోహన్ రావు రచించిన రెండు గ్రంథాలను నితిన్ నబీన్ ఆవిష్కరించారు. వాటిలో ఒకటి.. ''శ్రీ నరేంద్ర మోదీ: భారత్‌ను విశ్వవేదికపై నిలిపిన మహానాయకుడు'' అనే 600 పేజీల త్రిభాషా (తెలుగు-హిందీ-ఆంగ్లం) గ్రంథం కాగా.. మరొకటి ''అంత్యోదయం నుంచి వికసిత భారత్'' పేరుతో విడుదలైన 500 పేజీల గ్రంథం. విద్యార్థులు, పరిశోధకులు, ప్రజాప్రతినిధులు, విధాన రూపకర్తలు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, సాధారణ పాఠకులకు ఇవి విలువైన ప్రామాణిక సమాచార గ్రంథాలుగా ఉపయోగపడతాయని నబీన్ కొనియాడారు. కాగా మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమాల గురించి.. సమగ్ర సమాచారం, విశ్లేషణతో ప్రజలకు అందించాలనే లక్ష్యంతోనే ఈ గ్రంథాలను రచించినట్లు వకుళాభరణం కృష్ణ మోహన్ రావు తెలిపారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని.. బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. ''బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ కలిసి వచ్చినా.. ఎవరు అడ్డుకున్నా హైదరాబాద్ మాత్రం బీజేపీ అడ్డానే. ఈ మూడు కార్పొరేషన్లలో కూడా కమలం వికసించడం ఖాయం. ఎందుకంటే ప్రజలు మార్పును కోరుకుంటున్నారు, ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపే చూస్తున్నారు'' అని ధీమా వెలిబుచ్చారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి ప్రాంతాలను సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ అడ్డాలుగా మార్చేశారని దుయ్యబట్టారు. 'సర్' ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు బీజేపీపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయని రాంచందర్‌రావు ఆరోపించారు. ఇక.. తెలంగాణాపై కేంద్ర పార్టీ నాయకత్వం దృష్టి సారించిందని, అందులో భాగంగానే నితిన్ నబీన్ పర్యటకు వస్తున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మూడు కార్పొరేషన్లలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారరు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ముస్లింలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తుందన్నారు. కాగా.. వచ్చే ఎన్నికల్లో బెంగాల్ ఫలితాలు తెలంగాణాలోనూ పునరావృతం కావడం ఖాయమని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అహంకారానికి, దోపిడీకి బెంగాల్ ప్రజలు ఎలా చరమగీతం పాడారో రేపు తెలంగాణ ప్రజలు కూడా అలాంటి తీర్పే ఇవ్వబోతున్నారన్నారు. ''హైడ్రా పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఓటమి అంచున ఉంది. రేవంత్ సర్కార్‌ను చాలెంజ్ చేస్తున్నా.. బీఎల్వోగా పనిచేసేది మీ ప్రభుత్వ అధికారులే కదా? మరి బీజేపీ ఎలా ఓట్లు తొలగిస్తుంది? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాలి'' అని ఈటల డిమాండ్ చేశారు. 'సర్' ద్వారా దొంగ ఓటుకు చరమగీతం పాడబోతున్నామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను 'కేంద్ర మంత్రి డీకే అరుణ' అని సంబోధించారు. హైదరాబాద్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన బీజేపీ పోలింగ్ బూత్ కార్యకర్తల సమ్మేళనంలో కిషన్‌రెడ్డి ఈ మాట అన్నారు. కిషన్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ డీకే అరుణ ఒకేసారి వేదిక వద్దకు చేరుకున్నారు. వారిని ఆహ్వానించే క్రమంలో కేంద్ర మంత్రి సంజయ్ బదులు కేంద్ర మంత్రి డీకే అరుణ అని కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, కేంద్రమంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణలో అరుణకు చోటు దక్కనుందని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కిషన్‌రెడ్డి నోటి వెంట కేంద్ర మంత్రి డీకే అరుణ అనే మాట రావడం ఆ ప్రచారానికి మరింత ఆజ్యం పోసింది. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలయింది. 'కల్మషం లేకుండా పనిచేయండి. మనసులో ఒకటి.. పైకి మరో అభిప్రాయంతో పనిచేయడం వల్ల ఫలితం ఉండదు. వ్యక్తి కాదు.. వ్యవస్థ (పార్టీ) ముఖ్యమనే భావనతో పనిచేస్తే ఫలితాలు కచ్చితంగా వస్తాయి' అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పార్టీ రాష్ట్ర ముఖ్యులనుద్దేశించి అన్నారు. ఆదివారం రాత్రి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ ముఖ్యనేతలతో భేటీ అయిన ఆయన.. రాష్ట్ర పార్టీలో ఎవరేం చేస్తున్నారో తమ వద్ద రిపోర్టు ఉందన్నారు. ''ఇలాగే ఉంటే పార్టీ ముందుకు వెళ్లదు.. ఇకనైనా మారండి. వ్యక్తి కన్నా పార్టీయే ముఖ్యమని గుర్తించండి.. మంచి వాతావరణం ఉన్నా వినియోగించుకోవడంలో విఫలమవుతున్నాం. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకోండి.. కష్టపడి పనిచేయండి..ఐక్యంగా ముందుకు సాగండి..' అని పిలుపునిచ్చారు. బెంగాల్‌లో నిర్బంధాన్ని తట్టుకుని అధికారంలోకి వచ్చామని.. అక్కడి కంటే మెరుగైన పరిస్థితులు పార్టీకి ఇక్కడ ఉన్నాయని.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే.. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ''గతంలో జీహెచ్ఎంసీలో 150 డివిజన్లకుగాను 48 చోట్ల గెలిచాం. ఇప్పుడు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. అందువల్ల, బాధితులకు అండగా నిలబడితే వారు మనవైపు ఉంటారు'' అని పేర్కొన్నారు. ''పార్లమెంటు ఎన్నికల్లో 75శాతం పార్టీ ప్రభావం, 25శాతం వ్యక్తి ప్రభావం ఉంటాయి. ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ, వ్యక్తి ప్రభావం చెరిసగం ఉంటే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 75శాతం వ్యక్తి ప్రభావం, 25శాతం పార్టీ ప్రభావం ఉంటాయి. అందరూ దీన్ని గుర్తించి అందుకు అనుగుణంగా పనిచేసుకుంటూ వెళ్లాలి' అని సూచించారు. పోలింగ్ బూత్ అధ్యక్షులతో, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులతో ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు సంప్రదిస్తూ ఉండాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేసేవారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని, ఆసక్తిలేని వారికి అవకాశాలు ఇవ్వకపోవడం మంచిదని పేర్కొన్నారు. మండల, నియోజకవర్గస్థాయిలో కష్టపడి పనిచేసేవారిని గుర్తించాలని సూచించారు. రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని నితిన్ నబీన్ అభిప్రాయపడ్డారు. ''పార్టీ కోసం ఇతర రాష్ట్రాలు, ఢిల్లీ నుంచి వచ్చే నాయకులు ఇక్కడ సమన్వయం చేయగలరు గానీ, ఓట్లు వేయించలేరు.. ఆ సత్తా స్థానిక పార్టీ నాయకులకే ఉంటుంది'' అని వ్యాఖ్యానించారు. ''అధికారంలోకి రావాలంటే పోలింగ్ బూత్‌ను కైవసం చేసుకోవడం లక్ష్యం కావాలి. అందుకు క్షేత్రస్థాయిలో స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలు చేయాలి'' అన్నారు.

## సుప్రీం కొలీజియంలోకి జస్టిస్ పీఎస్ నరసింహ

న్యూఢిల్లీ, జూన్ 28: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె. మహేశ్వరి ఆదివారం పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో జస్టిస్ పి.ఎస్. నరసింహ సుప్రీంకోర్టు కొలీజియంలో సభ్యుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టులో ఐదో సీనియ ర్ న్యాయమూర్తిగా ఆయన 2028 మే 2న పదవీ విరమణ చేసే వరకు కొలీజియంలో కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు కొలీజియంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.ఎస్ నరసింహ సభ్యులుగా ఉంటారు. 1963 మే 3న హైదరాబాద్‌లో జన్మించిన జస్టిస్ పీఎస్ నరసింహ.. నిజాం కళాశాలలో ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేశారు. అనంతరం ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించి 1988లో న్యాయవాదిగా నమోదయ్యారు.

## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణిస్తోందంటూ ఎవర్ లబ్లీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరా న్ ఉల్లంఘిస్తోందంటూ.. శనివారం హోర్ము జ్ జలసంధికి సమీపంలో ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీనితో మండిపడిన ఇరాన్ గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపైకి డ్రోన్లు క్షిపణులను ప్రయోగించింది. అయి తే హోర్ముజ్ జలసంధిలో పనామా జెండా తో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ నౌక 'కికు'పై శనివారం రాత్రి దాడి జరిగిం ది. ఇది ఇరాన్ పనేనంటూ అమెరికా సెం ట్రల్ కమాండ్ ఆదివారం తెల్లవారుజా మున పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాన్ దీవి 'ఖెష్మ్'పై, హోర్ముజ్ జలసంధి సమీపతీ రంలోని సిరిక్, బందర్ ఈ లెంగే నగరాల్లో 10 ప్రాంతాలపై భారీస్థాయిలో దాడులు చేసింది. ఇరాన్ నిఘా, కమ్యూనికేషన్ వ్య వస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, సముద్ర మందుపాతరల (సీమైన్ల) నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటిం చింది. ఈ దాడులకు సంబంధించి 38 సెక న్ల వీడియోను విడుదల చేసింది. పరస్పర దాడులు కొనసాగుతున్నా హోర్ముజ్ జల సంధి మీదుగా నౌకల రాకపోకలు కొనసా గుతున్నాయని.. అమెరికా నౌకాదళం పూర్తి అప్రమత్తత ఉందని పేర్కొంది.

### అమెరికా స్థావరాలపైకి ఇరాన్ క్షిపణులు

అమెరికా దాడులపై ఇరాన్ దీటుగా స్పందించింది. కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్‌లోని అలీ అల్ సలేం వైమానిక స్థావరం, బహ్రెయిన్ పోర్ట్ సల్మాన్ వద్ద ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరం సహా ఎనిమిది కీలక సైనిక కేంద్రాలను ధ్వంసం చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) పేర్కొంది. అమెరికా చేసే ఎలాంటి దాడులకైనా మా స్పందన అత్యంత విధ్వంసకరంగా ఉంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంవైపు వస్తున్న క్షిపణులు, డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా అడ్డుకుంటున్నామని కువైట్ ప్రకటించింది.

### కాల్పులు ఆపేందుకు పాక్ ప్రయత్నాలు

అమెరికా, ఇరాన్ చర్చలకు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్.. తాజా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్ర యత్నాలు మొదలుపెట్టింది. దీనిపై పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరుదేశాల ప్రతినిధులను సం ప్రదించారు. కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కరారు. ఇక యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కాజా కల్లాస్, బహ్రెయిన్ విదేశాంగ మంత్రి రషీద్ కూడా ఇషాక్‌దార్‌తో మాట్లాడారు. కాగా కువైట్, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాల కూటమి 'గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)' ఖండించింది. వెంటనే దాడులు ఆపాలని విజ్ఞప్తి చేసింది.

### అమెరికాకు నరకం చూపిస్తాం: ఐఆర్‌జీసీ

అమెరికా చేసే ప్రతీ దాడికీ తమ ప్రతిదాడి ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. కాల్పుల విరమణను అమెరికాయే ఉల్లంఘిస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే శాంతి ఒప్పందం కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలన్నీ నిలిచిపోతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ నావికాదళ కమాండర్ ప్రకటన చేశారు. ''సిరిక్‌పై, హోర్ముజ్ తీరప్రాంతాలపై అమెరికా గుడ్డిగా చేసిన దాడులేవీ కూడా.. హోర్ముజ్ జలసంధిపై మా నియంత్రణను ఏమా త్రం దెబ్బతీయలేవు. హోర్ముజ్‌లో నిబంధనలు ఉల్లంఘించే నౌకలకు మా దాడులతో గట్టి హెచ్చరిక సంకేతాలు వెళ్లాయి'' అని పేర్కొన్నారు.

### ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తా: ట్రంప్

గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ''ఇరాన్ మళ్లీ కాల్పు ల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో మా సైన్యం దాడులు చేయాల్సి వచ్చింది. ఇరాన్ ఎప్పటికీ పాఠం నేర్చుకునేలా కనిపించడంలేదు. మా సహనానికి హద్దు అంటూ ఉంటుంది. అది దాటితే మేం సైన్యంతోనే పని పూర్తి చేయాల్సి వస్తుంది. అదే జరిగితే ఇక ఇరాన్ అనే దేశమే ఉండదు'' అని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.

### 3 రోజుల్లో 7 నౌకలు

విదేశాల నుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల రసాయన ఎరువులు తీసుకొస్తున్న రెండు 'ఏపీజేప్రీతి2' నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్ష' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి. ఇవిగాక మరో రెండు విదేశీ నౌకలు ఇదే మార్గంలో ప్రయాణించాయి. అధికారిక సమాచారం మేరకు ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఘర్షణ ప్రారంభమయ్యాక ఇప్పటి వరకూ భారత్‌కు సరుకులు రవాణా చేసే 44 నౌకలు ఈ వ్యూహాత్మక జలమార్గం ద్వారా ప్రయాణించాయి. హోర్ముజ్ ద్వారా భారత్‌కు రావాల్సిన మరో 15కు పైగా నౌకలు తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి. వీటిలో భారతీయ జెండా గల 10 నౌకలు ఉన్నాయి. వాటిలో నాలుగు ఎరువులను, మరొకటి ఇంధనాన్ని తీసుకురానున్నాయి.

Follow: సోమవారం జూన్ 29, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 39
www.vaarthavedikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERAL NEWS
యాదాద్రి భువనగిరి
https://epaper.vaarthavedikasurya.com





# మైలార్‌దేవ్‌పల్లిలో కార్తీక్ రెడ్డి ఉదారత

### స్వంత నిధులతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**

రాజకీయాలు అంటే కేవలం ఓట్లు, ఎన్నికలు మాత్రమే కాదు... ప్రజల కష్టాల్లో తోడుండటమే నిజమైన నాయకత్వం అని నిరూపించారు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి . మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యకు ఆయన తన ఉదారతతో శాశ్వత పరిష్కారం చూపారు. వాంబే కాలనీలో ప్రజల దాహార్తిని తీర్చే 3 బోర్లు భూగర్భ జలాలు అడుగంటడంతో పూర్తిగా ఎండిపోయాయి. దీంతో కాలనీ వాసులు తాగునీటి కోసం మైళ్ల దూరం వెళ్లాల్సి వచ్చేది. తీవ్రమైన ఎండలు, నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజల సమస్యను స్థానిక డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ , ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న కార్తీక్ రెడ్డి ఏమాత్రం



ఆలస్యం చేయకుండా, ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచి చూడకుండా తక్షణమే స్పందించారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించిన పి. కార్తీక్ రెడ్డి , మానవత్వంతో ముందుకు వచ్చి తన స్వంత నిధులు రూ. 2,25,000/- (రెండు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు) వెచ్చించారు. కాలనీలో అత్యంత ఆధునిక సాంకేతికతతో నూతన బోర్‌వెల్ తవ్వించడంతో పాటు, దానికి అవసరమైన హై-కెపాసిటీ బోర్ మోటారును కూడా అమరింప జేశారు. కేవలం కొద్దిరోజుల వ్యవధిలోనే పనులన్నీ పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బోర్ మోటారును కాలనీ ప్రజలు, మహిళలు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో పి. కార్తీక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. మోటారు ఆన్ చేయగానే ఉప్పొంగిన నీటిని చూసి కాలనీ వాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా మహిళలు కార్తీక్ రెడ్డి కి మంగళ హారతులు పట్టి, తమ తాగునీటి కష్టాలను తీర్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కష్ట కాలంలో మాకు అండగా నిలిచిన కార్తీక్ రెడ్డి మా నిజమైన నాయకుడు అంటూ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కోలన్ సుభాష్, డి. రమేష్, అధ్యక్షులు వెంకటేష్, లక్ష్మి రాజ్, రాము యాదవ్, రాజేష్ యాదవ్, రఘు యాదవ్, జయమ్మ, లక్ష్మమ్మ, జగన్, నరేష్, శేఖర్, మధుచారీ, సరిత మహేష్, చిరంజీవి, ప్రవీణ్, ఈశ్వర్, ప్రవీణ్ గౌడ్, జగదీష్, రవీందర్ యాదవ్, అరుణ, వెంకటమ్మ, శ్యామల, ధనలక్ష్మి, నిరోషా, ఉదయ్, సాయి, సతీష్, పూజ, గోదావరి, జయంతి, శాంతమ్మ, వెంకటయ్య, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, రాజు, నరేష్, సాయి, నవీన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### చౌటుప్పల్ 10 వార్డ్ కౌన్సిలర్ దేప రమ్య రాజు

**చౌటుప్పల్ జూన్ 28 వార్తా వేదిక సూర్య**

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ పదో వార్డ్ కౌన్సిలర్ దేప రమ్య రాజు అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులో ప్రైమరీ స్కూల్లో పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రమ్య మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరూ పోలే చుక్కలు వేయించుకోవాలని ఆమె తెలిపారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించినట్లయితే పోలియో రాకుండా నిర్మూలించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలోజు శ్రీనివాస్ చారి, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు చింతల మహేందర్, పార్టీ ప్రధాన కార్యదర్శి నరేష్, ఆశా వర్కర్స్ శ్యామల, బాలమణి పాల్గొన్నారు.

## పల్స్ పోలియో ప్రతి బిడ్డకు రక్షణ కవచం

### - మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్ జూన్ 28 వార్తా వేదిక సూర్య**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మరియు ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ హాజరై చిన్నారులకి పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అనంతరం పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ,లి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, ఎండి హను బాయ్, బత్తుల జయమ్మ దాస్, వైద్యాధికారులు సుమన్ కళ్యాణ్, కాటమరాజు పాండురంగారావు, వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు, చిన్నారులతల్లిదండ్రు, నాయకులు పోలోజు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు,

## వినియోగదారుల మన్ననలు పొందాలి

### - ఆరాధ్య హోటల్ ప్రారంభం

### - 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్

**చౌటుప్పల్ జూన్ 28 వార్తా వేదిక సూర్య**



ఆహార పదార్థాల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ.. వినియోగదారుల మన్ననలు పొందాలని కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య హోటల్ ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భత్తుల వాణి విప్లవ కుమార్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో శు భ్రత పాటించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. హోటల్ యజమాని సతీష్ కు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం హోటల్ యజమాని సతీష్ స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణీ విప్లవ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్లు ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కొయ్యడ శేఖర్ గౌడ్, కో-ఆప్షన్ మెంబర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, వర్కాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను దేశభక్తులుగా తీర్చిదిద్దడమే మా బాధ్యత : మెంత మధుజీ

**చౌటుప్పల్ జూన్ 28 వార్తా వేదిక సూర్య**



చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఆదివారం రాష్ట్రీయ స్వయసేవక్ సంఘ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చౌటుప్పల ఖండ ఆధ్వర్యంలో"యువ సాంఘిఖ్"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్త గా నల్లగొండ విభాగ్ సహ ప్రచారక్ మెంత మధుజీ విచ్చేసి ప్రసంగించారు. భారతదేశ పునర్ వైభవ స్థితికి తీసుకొని రావడానికి యువకులే కీలకమని అన్నారు. యువతను దేశభక్తులుగా తీర్చిదడమే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ముఖ్య లక్ష్యం అని అన్నారు. కార్యక్రమానికి చౌటుప్పల ఖండ కార్యవాహ బడుగు శ్రీరాములు సారథ్యం వహించారు. కార్యక్రమంలో చౌటుప్పల సంస్థాన్ నారాయణపూర్ మండల యువకులు పాల్గొన్నారు. ఉత్సవంలో ఏలే సుభాష్ చంద్రబోస్, మాతంగి రేణు కుమార్, మోదుగ కమలాకర్ రెడ్డి, కర్నాటి శ్రీనివాసులు, చిట్యాల నరేష్, పోలోజు శ్రీనివాస్ చారి, డాక్టర్ వేముల నరసింహ, కర్నాటి శ్యాంప్రసాద్, ఏ.మహిపాల్ రెడ్డి,బోయ ధర్మసాయి, బి సాయి కిరణ్, బాతరాజు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు

# దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు భాగస్వాములు కావాలి

### : పగిడిమర్రి సూర్యనారాయణ, వీడెం రమేష్

**రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**

అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ బస్తీ దవాఖానాలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. స్థానిక కాలనీవాసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, సత్య సాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్ హాజరై, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీ ప్రముఖులు మామిడి శెట్టి శ్రీనివాస్, యాదగిరి, భాస్కర్‌లు స్థానిక తల్లిదండ్రులకు పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించారు. ?ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... రెండు చుక్కలు - నిండు



జీవితానికి" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ప్రతి తల్లిదండ్రూ తమ పిల్లల భవిష్యత్తును సురక్షితం చేయడానికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ?బస్తీ దవాఖానా సిబ్బందితో పాటు ఆశా వర్కర్ మంగ, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, రత్నకుమారిలు ఉదయం నుంచే ప్రత్యేక లబ్ధిదారులను గుర్తించి, చిన్నారులకు చుక్కల మందు వేయడంలో కీలక పాత్ర పోషించారు.

# ప్రజల చెంతకే 'ఎస్ఐఆర్' సేవలు



### -- మార్కండేయ నగర్‌లో ముమ్మరంగా ఫారమ్‌ల పంపిణీ

### -- సమన్వయం చేసిన కాలనీ వెల్ఫేర్, పొదుపు సంఘాల ప్రతినిధులు

**రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ గణేష్ మండపం వద్ద ఆదివారం 'ఎస్ఐఆర్' ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ) నాగమణి, హేమలత హాజరై కాలనీవాసులకు ఎస్ఐఆర్ ఫారమ్‌లను అందజేశారు. ఫారమ్‌లను ఎలా పూర్తి చేయాలి, దీని ద్వారా చేకూరే ప్రయోజనాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

?ఈ కార్యక్రమానికి మార్కండేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విడం రమేష్, సత్య సాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్ పూర్తి సహకారం అందించి, సమన్వయం చేశారు.?కార్యక్రమం లో కాలనీ ప్రముఖులు మామిడిశెట్టి శ్రీనివాస్, యాదగిరి భాస్కర్, ఈస్నాగారి సాయి, బానసోల శివ కాలనీవాసులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల దరఖాస్తులు

**రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**

సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్)లో ఆదివారం భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డుల కోసం దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కన్యగారి నర్సింహారెడ్డి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ మండలంలోని రాజేంద్రనగర్, హైదర్‌గూడ, చింతల్‌మెట్, బుద్వేల్ లేబర్ అడ్డాల్లో పనిచేస్తున్న అనేక మంది భవన నిర్మాణ కార్మికులకు ఇప్పటికీ లేబర్ కార్డులు లేవని తెలిపారు. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు తీసుకోవాలని, దాని ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో సీపీఐ రాజేంద్రనగర్ మండలం, బీఓసీ ఆధ్వర్యంలో 50 మంది కార్మికులకు లేబర్ కార్డుల దరఖాస్తులు పూర్తి చేసినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి, సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు జె. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయ్ ఆనంద్ గౌడ్, ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ఎండి సలీం, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు జె. సదానంద్ గౌడ్, శ్రీరాములు, గంగారం, దర్శనాల శ్రీనివాస్, ప్రభాకర్, మణెమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ వార్డు మెంబర్ - మంద జగన్

**సికింద్రాబాద్, జూన్ 28(వార్త వేదిక సూర్య)**

నేడు పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ అంబర్ నగర్ బాల్వాడి స్కూల్, ఎఆర్కె నగర్ అంగన్వాడి స్కూల్ పలు ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని 0-5 సంవత్సరాల చిన్నారికి మాజీ వార్డు మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ....

రెండు చుక్కలు - నిండు జీవితానికి" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు సురక్షితం చేయడానికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తద్వారా దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, కొండ కిషోర్, మంద మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేష్ గౌడ్

**సికింద్రాబాద్, జూన్ 28(వార్త వేదిక సూర్య)**

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు కింటి కాలనీ, గోకుల్ నగర్, సండే మార్కెట్, నాగార్జున నగర్, షిరిడి సాయి నగర్ పలు



ప్రాంతాల్లో బిఎల్ఓ అఖిల తో కలిసి పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తు ఎన్యూమరేషన్ పాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నా వెంటనే సరిచేసుకోవాలని పేర్కొన్నారు.



## ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి: ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదివారం గణేష్ నగర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, బస శ్రీనివాస్, వివేక్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## రెండు చుక్కలు -- నిండు జీవితానికి: సాయిబాబా నగర్‌లో పల్స్ పోలియో కార్యక్రమం

**రాజేంద్రనగర్,జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**



కాటేదాన్ డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు సంతు గౌడ్ ఆధ్వర్యంలో, అధ్యక్షుడు గోద పాండు యాదవ్ ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రెండు చుక్కలు నిండు జీవితానికి అనే నినాదంతో ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం సాధ్యమవుతుందని తెలిపారు. పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని వారు కోరారు.

## చిన్నారికి పోలియో చుక్కలు వేసిన బీఆర్ఎస్ సీనియర్ నేత అంబటి శ్రీనివాస్

**రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**

పోలియో రహిత భారత నిర్మాణం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్ కృష్ణభవన్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబటి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఓ చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని ఆయన కోరారు.

## శివరాంపల్లిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన మెడికల్ ఆఫీసర్ డా. నిఖిల్ సృజిత్

**రాజేంద్రనగర్,జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :**

శివరాంపల్లిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ డా. నిఖిల్ సృజిత్ సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమం సజావుగా కొనసాగుతున్న విధానంపై సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకురావాలని కోరారు. ఆరోగ్య శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ప్రేమావతిపేట్ బీడీ, పీహెచ్ఎం గౌరి, ఏఎన్ఎం వినోద, ఆశా కార్యకర్త ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
జూన్ 29, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 39
Follow:

# బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం..

**శంషాబాద్‌లో జిల్లా కార్యాలయం ప్రారంభం!**

**- ?ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ నేత నితిన్ నబీన్**

**- ?పూలవర్షంతో ఘనస్వాగతం పలికిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- ?హాజరైన ఎంపీలు బండి సంజయ్, ఈటెల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**- ?తెలంగాణలో 'డబుల్ సర్కార్' ఖాయమన్న జాతీయ నాయకత్వం**

రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్‌లో రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హాజరుకాగా, ఆయనకు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమం, పూజా కార్యక్రమాల్లో ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్లకు సన్మానం చేసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జిల్లా కార్యాలయం ప్రారంభం కావడం సంతోషకరమని, ఇది పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని అన్నారు. అనంతరం



రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్మించిన బీజేపీ నూతన కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ముఖ్య అతిథి నితిన్ నబీన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణానికి కేంద్ర నాయకత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ పర్యటన కార్యకర్తల్లో మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.




## రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి బండ్లగూడ జాగీర్ నుంచి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్‌లో ఘనంగా నిర్వహించిన రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ జెండాలు, నినాదాలతో శంషాబాద్‌కు చేరుకున్న బీజేపీ శ్రేణులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, నూతన జిల్లా కార్యాలయం పార్టీ కార్యకలాపాల విస్తరణకు, ప్రజల సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బండ్లగూడ జాగీర్ నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పార్టీ నాయకత్వం వారికి అభినందనలు తెలిపింది. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు, మున్సిపాలిటీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

## బాబుల్ రెడ్డి నగర్ లో పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొడ్డు ఓం ఓం ప్రకాష్, బట్టా కిరణ్ కుమార్

రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :

కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు ఓం ప్రకాష్ , బట్టా కిరణ్ కుమార్.పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అనిత పాల్గొన్నారు

## నాంపల్లిలో బీజేపీ బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఏ--2ల సమావేశం

**గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్ చేత నితిన్ నబీన్‌కు సన్మానం**

రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌కు గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్ సన్మానం చేశారు.గ్రేటర్ హైదరాబాద్‌కు సంబంధించిన 300 డివిజన్ల బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఏ--2ల సమావేశం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా నితిన్ నబీన్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేసి గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో విజయం సాధిస్తే, అనంతరం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా విజయం సాధించడం సాధ్యమవుతుందని అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోందని, అది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్. రామచంద్రరావు, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, డాక్టర్ లక్ష్మణ్, డీకే అరుణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సర్ ఓటు మ్యాపింగ్ ను పరిశీలించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జూన్ 28.(వార్త వేదిక సూర్య)

ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ సర్కిల్ పరిధిలోని రంగారెడ్డి నగర్ డివిజన్ లో జరుగుతున్న సర్ రూట్ మ్యాప్ ఇన్ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారు పరివేక్షించారు..

ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ా×= కార్యక్రమంలో స్థానిక ఓటర్లు అందరూ భాగస్వాములు అవ్వాలని బిఎల్వోలు ఓటర్లకు అందజేసే ఎమ్యూనరేషన్ దరఖాస్తులో తమ యొక్క పూర్తి వివరాలను నమోదు చేసుకొని ఓటు హక్కును పొందాలని, అదేవిధంగా రెండు చోట్ల ఉండే ఓటర్లను తొలగించే విధంగా బిఎల్ఓలు కృషి చేయాలని, అదేవిధంగా నకిలీ ఓట్లను సైతం పూర్తిగా డిలీట్ చేసే విధంగా చూడాలని స్థానిక దీూా లకు సూచించారు, నూతనంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఈ సర్ కార్యక్రమంలో నూతనంగా ఓటు హక్కును పొందే అవకాశం కేంద్ర ఎన్నికల కమిషన్ కల్పించిందని స్థానిక నాయకులను ఉద్దేశించి మాట్లాడారు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.. అనంతరం శ్రీశైలం గౌడ్ గారు రంగారెడ్డి నాగర్ కమ్యూనిటీ హాల్లో జరుగుతున్న పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాకీర్, రమేష్ మంజూల్కర్, నారాయణ, మల్లం శీను, నవీన్ రెడ్డి, తోకల శీను, మహమ్మద్ కాజా, ముంతాజ్, మరియు బిఎల్ఓలతో పాటు కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరి

రాజాపూర్, వార్తా వేదిక సూర్య

మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రతి ఒక్కరూ లక్ష్యంగా ఉండాలని గ్రామంలో 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్ కు బాటలు వేయాలని పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో చుక్కలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామంలో ప్రతి ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించుకొని ఆరోగ్యాకరమైన గ్రామంగా ఉండాలని సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్ అన్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాధన మేడం, డీసీసీ ఉపాధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ రాజు నాయకులు లింగం ఆశ వర్కర్లు సరోజ, శోభ గోపాల్ రాధాకృష్ణ కుర్మయ్య ప్రవీణ్ అంజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




## పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, జూన్ 28(వార్త వేదిక సూర్య)

నేడు ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ వారసిగూడ బాలాజీ స్కూల్ లోని పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పాల్గొని 0-5 సంవత్సరాలు ఉన్న చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారి చిరునవ్వులకు భరోసా... పోలియో చుక్కలు మన జీవితానికి రక్షణ కవచమని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన రేపటి కోసం, రెండు చుక్కలతో పోలియోను తరిమికొడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూపిహెచ్సి రెడ్ క్రాస్ డాక్టర్ ఎలిజబెత్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనది: బట్టా కిరణ్ కుమార్

రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :



మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్‌రెడ్డి నగర్, మార్కండేయ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్‌ఐఆర్) కార్యక్రమంలో మాజీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ యువజన అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బట్టా కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవడం, సవరించుకోవడం, అవసరమైన మార్పులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు కార్యక్రమం ఉద్దేశ్యం, ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఒ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు: ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

**మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**

కూకట్ పల్లి, జూన్ 28 (వార్త వేదిక సూర్య) :



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సందర్శించారు .ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారుల భవిష్యత్తును సురక్షితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ వారి ఇంట్లోని చిన్నారులకు బాధ్యతగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, మన పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం, వైకల్య రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, శ్రీనివాస్,బాబు రావు, వేణు,తుకారాం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్‌లో కార్తీక్ రెడ్డికి ఘన స్వాగతం

**-సబితమ్మ కుటుంబంపై చెరగని అభిమానం చాటుకున్న మహిళలు**

**-కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షుడిగా బన్నె శ్రీనివాస్ (ఉప్పల్ శ్రీను) నియామకం**

**-అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంలో వృధా అవుతున్న ప్రజాధనం: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ధ్వజం**

రాజేంద్రనగర్, జూన్ 27 ( వార్త వేదిక సూర్య ) :

నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల అసమర్థత, అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, లక్షలాది రూపాయల ప్రజాధనం మురికిపాలవుతోందని బిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో నిర్వహించిన పర్యటనలో ఆయనకు స్థానిక ప్రజలు, మహిళలు హారతులు పట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.?ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్తూ, మహిళలను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. అమ్మ బాగున్నారా?" అని ఆయన అడగ్గా.. స్థానిక మహిళలు ఎంతో భావోద్వేగంతో స్పందిస్తూ, "మేమంతా బాగున్నాము బాబు.. కానీ మా సబితమ్మ ఎలా ఉన్నారు? ఆమెను ఒకసారి మా కాలనీకి రమ్మని చెప్పండి అని తమ ప్రేమను చాటుకున్నారు. పదవులు ఉన్నా లేకపోయినా, దశాబ్దాలు గడిచినా మాజీ మంత్రి సబితా ఇందిరారెడ్డి కుటుంబంపై రాజేంద్రనగర్ ప్రజల గుండెల్లో ఉన్న అభిమానం చెరిగిపోనిదని ఈ ఘటన మరోసారి నిరూపించింది. కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో బాబుల్ రెడ్డి నగర్ కాలనీకి చెందిన క్రియాశీల నాయకుడు బన్నె శ్రీనివాస్ (ఉప్పల్ శ్రీను) ని కాటేదాన్ డివిజన్ కార్మిక విభాగం అధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని బన్నె శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ శ్రీను నాయకత్వంలో డివిజన్‌లోని కార్మిక విభాగం మరింత బలోపేతం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాలనీ పర్యటనలో ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కాంగ్రెస్ పాలకులపై నిప్పులు చెరిగారు. ప్రభుత్వ అధికారులకు, ఇక్కడి కాంగ్రెస్ నాయకులకు కనీస అవగాహన లోపించింది. బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో భూగర్భంలో మంచి నీటి పైపులైన్ ఉందని తెలిసి కూడా, సరిగ్గా అదే స్థానంలో



సివరేజ్ (డ్రైనేజీ) లైన్ కోసం తవ్వకాలు జరిపారు. పనులు అస్తవ్యస్తంగా పూర్తి చేసి, తవ్విన చోటే మళ్లీ రెడీ మిక్స్ కాంక్రీట్ నింపి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పక్కా ప్రజాధనాన్ని వృధా చేయడమే అని అన్నారు. కాలనీలోని పోచమ్మ గుడి వీధి పరిస్థితి నరకప్రాయంగా మారింది. ఇక్కడ ఎప్పుడు చిన్నపాటి వర్షం వచ్చినా మోరీలు (డ్రైనేజీలు) నిండి పోతున్నాయి. ఏడాది పొడుగునా 24 గంటలూ ఇక్కడ కృష్ణా, గోదావరి నదులు ప్రవహించినట్లు మురికినీరు రోడ్లపై పారుతూనే ఉంటుంది. స్థానికులు, భక్తులు ఈ నరకంలోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఇంతటి దారుణమైన సమస్యను పరిష్కరించడం చేతకాని పాలకులు, వేరే చోట పనులు చేస్తూ నిధులు నొక్కుతున్నారని మండిపడ్డారు. వర్షాకాలం వస్తే కాటేదాన్ డివిజన్‌లో ఎక్కడ చూసినా మేన్‌హోల్స్ మూతలు లేకుండా నోరు తెరుచుకుని కనిపిస్తున్నాయి. కనీసం ఈ ప్రమాదకరమైన మేన్‌హోల్స్‌పై మూతలు వేయడం చేతగాని అసమర్థ నాయకులను ఎన్నుకోవడం ఇక్కడి ప్రజల కర్మ అని దుయ్యబట్టారు. ప్రస్తుత పాలకులకు ఇతర పార్టీల నాయకులను బెదిరించి, లొంగదీసుకోవడంపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై లేదు. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, నర్సబయికుంట అభివృద్ధి పేరుతో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన నిధులను కాంగ్రెస్ నాయకులు పందికొక్కుల్లా మెక్కారని కార్తీక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ వీధిలో పేద ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూడాలి. అక్కడ జరగాల్సిన పనులపై తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి, కాలనీవాసుల ఇళ్లల్లోకి మురికి నీటి వరద రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి. లేనిపక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ముట్టడి కార్యక్రమాలు చేపడతాం అని కార్తీక్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, మైలార్దేపల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, లక్ష్మీ రాజ్, రాము యాదవ్, అక్యం రాఘవేంద్ర యాదవ్, రాజేష్ యాదవ్, ఆర్. కుమార్, కొంపల్లి జగదీష్, కార్తీక్, బొంబాయి రవి, నరేష్, వెంకటరమణ, సుగుణమ్మ, ప్రసన్న, పద్మ, పుష్ప, భాగ్యమ్మ, బాలరాజు యాదవ్, భాస్కర్, ఆనంద్, మోహన్, రామస్వామి, ప్రవీణ్, రాజు, శ్రీకాంత్, నాని, అనిల్, సింహాచలం, నవీన్, సంతులతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యువజన విభాగం ప్రతినిధులు మరియు స్థానిక కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి




**సమాజ రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి**

**జనసేన నాయకులు ప్రేమ కుమార్**

కూకట్‌పల్లి, జూన్ 28 (వార్త వేదిక సూర్య) :

యువతను మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో ఆదివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఛత్రపతి ధర్మ రక్షణ సేవ అధ్యక్షుడు కర్రా వేణుగోపాల్ ఆధ్వర్యంలో "మత్తుపదార్థాలకు నో చెప్పండి" అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్--1లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ రోడ్డు నంబర్--5 వరకు సాగింది. యువత, సామాజిక కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తుపదార్థాల వ్యతిరేక నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్ట్ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. నేటి యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని అన్నారు. యువత స్వయంగా మత్తుపదార్థాలకు దూరంగా ఉండడమే కాకుండా, వాటి నిర్మూలనలో కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆయన కోరారు. మత్తు పదార్థాలు విక్రయించే వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుని, చట్టపరంగా కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువతను రక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా భావించాలని సూచించారు.

**తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకం**

యువతను సరైన మార్గంలో నడిపించడంలో తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని ప్రేమ కుమార్ పేర్కొన్నారు. పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి ఉంచుతూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా కుటుంబ సభ్యులు ప్రోత్సహించాలని సూచించారు. ఇంటి నుంచే మంచి విలువలు పెంపొందితేనే సమాజంలో మత్తుపదార్థాల వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. వైద్యులు, సామాజిక ప్రముఖుల అవగాహన సందేశాలు ఈ కార్యక్రమంలో యోగేష్ ప్రభు, డాక్టర్ రామ్ సింగ్, డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ రమేష్, నాగేశ్వర్ గుప్తా, జి. ప్రసాద్, అనిత గాలి తదితరులు పాల్గొని మత్తుపదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, యువత ర్యాలీలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, మండలి అనిల్, రణదీప్, ప్రసాద్ నాయుడు, ప్రవీణ్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు దీపక్ చౌదరి, హరిబాబు, శ్రావణ్ బత్తుల, కాలనీ వాసులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజానికి బలమైన సందేశం ఈ అవగాహన ర్యాలీ ద్వారా యువతకు మత్తుపదార్థాల దుష్పరిణామాలపై చైతన్యం కల్పించడంతో పాటు, మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. యువత, తల్లిదండ్రులు, ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక సంస్థలు సమిష్టిగా కృషి చేసినప్పుడే మత్తుపదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని కార్యక్రమంలో పలువురు అభిప్రాయపడ్డారు.

Follow:
సోమవారం
జూన్ 29, జూన్ 2026
సంపుటి : 2 సంచిక : 39
www.vaarthavedikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## సార్ విధానాలకు అనుగుణంగా ఓటర్ల ఎన్యుమరేషన్ పత్రాలను బీఎల్ఓకు అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య):-

చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న "18వ బూత్ పరిధిలోని ఓటర్ల ఎన్యుమరేషన్ పత్రాలను" దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సంబంధిత బీ ఎల్ ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్ )కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం అమలు చేస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ (సార్ ) కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా అధికారులు నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తన వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని, మార్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సార్ మార్గదర్శకాలకు అనుగుణంగా స్థానిక బీఎల్ఓ మరియు సంబంధిత అధికారులకు 18వ బూత్ పరిధిలోని ఓటర్ల ఎన్యుమరేషన్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, బిఎల్ఎ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
### -బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య ):-



బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు,టై బెల్ట్ లు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆయన కోరారు.ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్,జామీర్ బాబా,పేట అభి, అంజనెయులు, వెంకటేష్ , మహేష్,రవి,తదితరులు పాల్గొన్నారు

## చింతపల్లి మండల బిఆర్ఎస్వి అధ్యక్షుడు ఆరెకంటి మురళి ముందస్తు అరెస్టు

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య ):-



నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నిమిత్తం ముందస్తు అరెస్టులలో భాగంగా బిఆర్ఎస్వి చింతపల్లి మండలం అధ్యక్షుడు. ఆరెకంటి మురళి ని చింతపల్లి పోలీస్ స్టేషన్ లో ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు అరెస్టులతో ప్రభుత్వ పాలకులు ప్రజాస్వామ్యాన్ని అభబస్సుపాలు చేయలేరని ప్రజా క్షేత్రంలో ప్రజా పోరాటం ద్వారా ప్రజా సమస్యల పరిష్కరించడం కోసం ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి అదేవిధంగా కానిస్టేబుల్ అభ్యర్థులకు 46 జీవోను రద్దు చేస్తా అని హామీ ఆమె ఇచ్చి కానిస్టేబుల్ అభ్యర్థులను మోసం చేయడం జరిగింది ఇప్పటికీ రెండు సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఈ రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా రాష్ట్ర ప్రజల పైన అప్పుల కుప్ప మోపుతున్నారు తక్షణమే రెండు లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలి లేనియెడల బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం ఈ సందర్భంగా పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య):-



విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ కొండమల్లేపల్లి యందు ఆదివారం రోజున రోళ్ళకల్ సర్పంచ్ మారేపల్లి అనిత - రమేష్ గార్ల కుమార్తెలు రిషిత-స్పందన-స్వరూప చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది కార్యక్రమంలో మండల ఎం ఈ ఓ శ్రీనయ్య ,గుడిపల్లి మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి సింగరాజుపల్లి సర్పంచ్ సూరబోయిన శ్రీనివాసులు, ఘనపురం సర్పంచ్ తోటకూరి వెంకటయ్య ,ఘనిపల్లి సర్పంచ్ గుడారి మల్లిక వెంకటేశ్వర్లు రావుల రమేష్,తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ జిల్లా కనగల్ లో "పైలాన్" ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి..!



నల్గొండ టౌన్ జూన్ 28 వార్త వేదిక సూర్య

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.13 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న హ్యాం రోడ్ల పైలాన్ ను ఆదివారం కనగల్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. హెలికాప్టర్లో సాయంత్రం గం. 3.45కు హైదరాబాదు నుంచి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడినుంచి కాన్వాయ్ లో పైలాన్ వద్దకు చేరుకుని గం. 3.55కు పైలాన్ ను ఆవిష్కరించారు. పైలాన్ వద్ద కొద్దిసేపు గడిపిన ఆయన ప్రజలకు అభివాదం చేసి తిరిగి కారులో హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. గం. 4.10కి హెలికాప్టర్లో నల్లగొండ లోని ఎన్జీ కాలేజీలో నిర్వహించే బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఇది ఇలా ఉంటే పైలాన్ సీఎం ఆవిష్కరించడంతో రాష్ట్రవ్యాప్తంగా హ్యాం రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం కానున్నాయి. పైలాన్ ఆవిష్కరణకు సీఎం రానున్న నేపథ్యంలో పోలీస్ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్ అండ్ బి శాఖ సెక్రెటరీ వికాస్ రాజ్, కలెక్టర్ చంద్రశేఖర్, నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.42 కోట్లకు పైగా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన" చేసిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య):-



ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలోని 11, 12 వార్డుల్లో నగరాభివృద్ధి నిధుల కింద "రూ.1 కోటి 42 లక్షల 25 వేల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు" దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు నాణ్యమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో కూడా అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు రూ.1.42 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు పూర్తయిన అనంతరం ఆయా వార్డుల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలగడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హౌస్ అరెస్ట్

నల్గొండ టౌన్ జూన్ 28 వార్తా వేదిక సూర్య



నార్కట్‌పల్లిలో మాజీ ఎమ్మెల్యే శ్రీ చిరుమర్తి లింగయ్య పోలీసులు హౌస్ అరెస్ట్ ను చేసారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేక, ప్రజల్లో వ్యతిరేకతను ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష నాయకులను గృహ నిర్బంధాలకు గురి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడటం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే బిఆర్ఎస్ పార్టీ గొంతుకులకు అడ్డుకోవడం ద్వారా ప్రజల గొంతును అణచివేయలేరు. హౌస్ అరెస్టులు, అక్రమ నిర్బంధాలతో ప్రభుత్వ వైఫల్యాలను దాచలేరని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, ఇటువంటి కక్షసాధింపు రాజకీయాలను విరమించుకొని ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు...

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భద్రతను పునరుద్ధరించాలి
### షేక్ ఇస్మాయిల్

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య):-



బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గారి భద్రతను తగ్గించడం ఆందోళన కలిగించే విషయమని బీఆర్ఎస్ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. 26 సంవత్సరాల పాటు ఐపీఎస్ అధికారిగా దేశానికి సేవలందించడంతో పాటు, గురుకుల విద్యాసంస్థల ద్వారా వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తికి భద్రతను తగ్గించడం సముచితం కాదని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిరంతరం తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఆయన భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గతంలో తనకు ప్రాణహాని ఉందని ఆయన వెల్లడించిన విషయాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రతిపక్ష నాయకుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని షేక్ ఇస్మాయిల్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గారికి తగిన భద్రతను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## హ్యామ్ రోడ్ల ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను ఘనంగా సన్మానించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య ):-



నల్లగొండ జిల్లా కనగల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రూ.13,006 కోట్ల వ్యయంతో 6,092 కిలోమీటర్ల మేర 441 హ్యామ్ రోడ్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారితో పాటు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, రాష్ట్ర మంత్రులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. రూ.13,006 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన హ్యామ్ రోడ్ల ప్రాజెక్టు తెలంగాణ రవాణా రంగంలో చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 441 రహదారుల అభివృద్ధి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, సాధారణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



## ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : ఎస్ఎఫ్ఐ

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య ):-

ఈరోజు నల్లగొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను తెలియజేయడానికి సిద్ధమవుతున్న విద్యార్థి మరియు ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం,నిరసన తెలపడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని ముఖ్యమంత్రి పర్యటన సాకుతో తెల్లవారుజామునే నాయకుల ఇళ్లకు వెళ్లి, వారిని బలవంతంగా అదుపులోకి తీసుకుని దేవరకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాయకుల గొంతు నొక్కడం సరికాదని,ఈ అక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి"
### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్గొండ టౌన్ జూన్ 28 వార్త వేదిక సూర్య



ఆదివారం నాడు నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "దేశ భవిష్యత్తు అయిన చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి చిన్నారికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య ):-



చందంపేట మండల పరిధిలోని తెల్దేవర్ పల్లి గ్రామానికి చెందిన నలావత్ పకీరా నాయక్ కుమారుడు అఖిల్ రాథోడ్ ---అనిత గార్ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య యాదవ్, కేతావత్ హరి నాయక్ ,జర్నలిస్ట్ శుభాష్ నాయక్, గోవర్దన్,బంజార సంఘం రాష్ట్ర నాయకులు అశోక్ రాథోడ్, జైపాల్ నాయక్,వెంకట్రాంపాల్గొన్నారు

## నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన జట్టు

నల్గొండ టౌన్ జూన్ 28 వార్త వేదిక సూర్య



ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలి. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయి. క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, అభిమానులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ జూన్ 28 (వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి పట్టణంలో పోలియో చుక్కల కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది అప్పుడే పుట్టిన పిల్ల దగ్గర నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించవలసిందిగా సూచించారు కొండమల్లేపల్లి పట్టణంలో ప్రాథమిక వైద్యశాల, హైస్కూల్లో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సోమవారం
జూన్ 29, జూన్ 2026
Follow:
సంపుటి : 2 సంచిక : 39

# మూసీ నది ప్రక్షాళన నా జీవిత లక్ష్యం

### వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్ బిసీని, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

### రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి



నల్లగొండ బ్యూరో, జూన్ 28 (వార్తా వేదిక సూర్య )

ఎవరు అడ్డుపడినా మూసి ప్రక్షాళన చేసితీరుతామని, ఈ విషయాన్ని ఒట్టేసిచెబుతున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్ బి సి ని, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసి కృష్ణానది జలాలను నల్గొండలో పారేలా చేస్తామని అన్నారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రం మార్కెట్ యార్డు సమీపంలో నల్గొండ -దేవరకొండ రహదారిపై రాష్ట్రవ్యాప్తంగా 13006.27 కోట్ల రూపాయల వ్యయంతో 6092.37 కిలోమీటర్ల పొడవు గల 441 రహదారుల విస్తరణ మరియు పటిష్టం చేసే హ్యాం రోడ్ల శంకుస్థాపన పైలాన్ ను ఆవిష్కరించారు. అంతేకాక 83 కోట్ల రూపాయల వ్యయంతో మొదటి దశలో నల్గొండ పట్టణానికి తాగునీరు అందించే టి యఫ్ యు ఐ డి సి నిధుల పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పదవి చేపట్టిన నాడు రాష్ట్రంలో 69 వేల కోట్ల అప్పులు ఉండేవని , ఆ తర్వాత రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల ఆపులలోకి నెట్టి తెలంగాణను విధ్వంసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని, ప్రతిపక్షాలు ఎప్పుడు అడిగినా శాసనసభ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి మేనిఫెస్టోల పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తాము పేదవాడి సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామని, పేదవాడి గుర్తింపే" రేషన్ కార్డు" అని, పేదవాడి ఆత్మగౌరవమే "ఇందిరమ్మ ఇండ్లు" అని అన్నారు. రాష్ట్రంలో 16 వేల కోట్ల రూపాయలతో మూడు కోట్ల 28 లక్షల మంది పేదలకు 6 కేజీల సన్న బియ్యం అందిస్తున్నామని, గత ప్రభుత్వం పేదోడి కలల సాకారమైన ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని, రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇచ్చామని, కాలేశ్వరం లేకున్నప్పటికీ అనేక కష్టాలు పడి రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచామన్నారు. తెలంగాణ గురుకులాల నుండి వందలాది మంది అంబేద్కర్ లను తయారు చేసే ఉద్దేశంతో ఒకటవ తరగతి నుండి 12వ తరగతి వరకు గుణాత్మక విద్యను అందించాలన్న లక్ష్యంతో పాఠశాలల పునరుద్ధరణ, సౌకర్యాల ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల ఆరుట్లలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రతిభ దేశంలో మన రాష్ట్రాన్ని ముందు నిలిపేలా ఉంటుందన్న నమ్మకం ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఉపకులాల సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని, జనగణనలో కులగలను చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. 30 నెలల్లో 70000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తమదేనని చెప్పారు. మూసీ నది ప్రక్షాలనే తన జీవిత లక్ష్యం అని, దేశానికే తలమానికంగా మూసి ప్రక్షాళన చేస్తామని, ప్రపంచంలో ఎవరైనా మూసి ప్రక్షాళన చూసేందుకు వచ్చేలా మూసి ప్రక్షాళనను చేపడతామని, తాను ఒట్టేసి చెబుతున్నానని ఎవరు అడ్డుపడిన మూసి ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. నల్గొండ జిల్లాలోని ఎస్ఎల్ బి సి, డిండి ప్రాజెక్టును వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేసి నల్గొండ జిల్లాలో కృష్ణానది జలాలను పారిస్తామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి 172 కోట్ల రూపాయల విలువచేసే బ్యాంకు లింకేజీ రుణాలను స్వయం సహాయక మహిళా సంఘాలకు అందజేశారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేని విధంగా రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 13000 కోట్ల రూపాయలు ఖర్చు చేయడమే గాక, మరో 10 వేల కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వీటితోపాటు, జాతీయ రహదారులు, ఇతర రహదారులు అన్నింటి కలిపి 90 వేల కోట్లతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పై దృష్టి సారించి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి, డిండి, నక్కలగండి వంటి ప్రాజెక్టులను తమ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి నల్గొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛలను తీర్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. మహిళా సంఘాలకు ఐదేళ్లలో లక్ష కోట్ల పైగా వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజా సంక్షేమమే ఎజెండాగా తాము పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో గతంలో ఎప్పుడు చేయనంతగా 13వేల కోట్ల రూపాయలతో రహదారులపై ఖర్చు చేసేందుకు శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక సందర్భం అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు 79,886 కోట్ల రూపాయలను ధాన్యం అమ్మిన రైతుల ఖాతాలలో జమ చేసామని తెలిపారు. ఈ సంవత్సరం 81 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యాసంగిలో కొనుగోలు చేసి 19313 కోట్ల రూపాయలు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. వరి పండించడంలోనూ వరి సేకరణలోను తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ గా ఉందన్నారు. అలాగే నల్గొండ జిల్లా రాష్ట్రంలోనే వరి ధాన్యం సేకరణలో ముందు ఉందని అన్నారు .తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 కేజీల సన్న బియ్యం ఇస్తున్నామని, ఎస్ఎల్ బి సి ని పూర్తిచేసి చరిత్ర సృష్టిస్తామని, అలాగే డిండి ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని, కృష్ణ నదిపై నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని, నాగార్జునసాగర్ ప్రాజెక్టును ఆధునికరిస్తామని మంత్రి తెలిపారు.

నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా 13000 కోట్ల రూపాయలతో రహదారుల పటిష్టం, విస్తరణ కార్యక్రమానికి శంకుస్థాపన చేయడం శుభసూచకమని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 75 వేల కోట్ల రూపాయలకు పైగా రహదారులకై ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారులతోపాటు, గ్రామాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి, పంచాయతీ రాజ్ రోడ్లు చేపట్టనున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. గ్రీన్ఫీల్డ్ రహదారితో పాటు, బుల్లెట్ ట్రైన్ డిపిఆర్ తయారవుతున్నదని అన్నారు. నల్గొండ జిల్లా పోరాటాల గడ్డ అని, అలాంటి గడ్డ అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉన్న కార్పొరేషన్ నల్గొండ అని, నల్గొండ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధికి 300 కోట్ల రూపాయలు, షాది ఖానాకు 30 కోట్ల రూపాయలు, ఏఎమ్ఆర్పి లైనింగ్ పూర్తి చేసేందుకు మరో 500 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సిందిగా ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి లింకు కెనాల్ ను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్ ఎల్ బి సి పూర్తి చేస్తే 80000 ఎకరాలకు నీళ్లు వస్తాయని, అయితే తమ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యను తీర్చాలని కోరారు. అలాగే డిండి ప్రాజెక్టులో ఉన్న భూసేకరణ సైతం పూర్తిచేయాలని, మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన నాలుగు ఎతిప్రతల పథకాల ను కూడా పూర్తి చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న నియోజకవర్గాలపై దృష్టి సారించాల్సిందిగా ఆయన ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,భువన గిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి ,డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, వేముల వీరేశం,నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, మందుల సామేలు, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి,నేతి విద్యాసాగర్, మల్ రెడ్డి రంగారెడ్డి,

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.




## ముందస్తు అక్రమ అరెస్ట్ లు అప్రజాస్వామ్యం

### ముందస్తు అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరు....

### BJYM నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

నాంపల్లి జూన్28(వార్త వేదిక సూర్య)




నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటన సందర్భంగా ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో BJYM నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ని నాంపల్లి పోలీస్ వారు తెల్లవారుజామున ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ నుండి అడ్డుకోవాలని ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు. కనీసం రాష్ట్రంలో నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛ లేదా అని మండిపడ్డారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ అరెస్ట్ లు మాకు కొత్తకాదని,అక్రమ అరెస్ట్ లకు,నిర్భంధాలకి, జైళ్ళకి దీజీూ నాయకులు బయపడరని తెలియజేశారు. అరెస్ట్ అయినా వారిలో వడ్డేపల్లి మాజీ సర్పంచ్ నాగేష్ వున్నారు

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గఫర్

నాంపల్లి జూన్28(వార్త వేదిక సూర్య)



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం నేరళ్లపల్లీ గ్రామం నందు ఎడ్ల చిన్న రాములు గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది అది తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ గారు 10,000/- రూపాయలు సహాయం అందించడం జరిగింది. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా ఏ సమయం లో కానీ తలుపు తట్టుతే చాలు నేనున్నాను అంటూ మనముందుండి పరిస్కరించే గొప్ప నాయకుడు మన గఫార్ గారు ఈ కార్యక్రమంలో గొర్ల అంజయ్య, మేకల రమేష్,మదా రమేష్ ,బచ్చనబోయిన కొండల్ , వంగూరి సైదులు,ఉడుత పర్వతాలు,ఎడ్ల వెంకన్న ,శ్రీరాములు ,మేకల రాజు ,కర్నాటి అంజి,చందుపాషా, సైద్ సేన్, హస్సేన్ ,ఆక నర్సింహా,బారి యాదయ్య ,టేకులపల్లి వెంకన్న,ఎరుకల శ్రీశైలం,దాసరి చంద్రయ్య, షేక్ జానీ,రాచకొండ మారయ్య,ఎడ్ల చంద్రయ్య,ఎడ్ల అంజి,మేకల పెద్దిరాజు, ఎడ్ల సైదయ్య, పెద్దులు,మదగోని మారయ్య, ఉడుత యాదయ్య,ఎడ్ల సైదయ్య,ఆక లింగయ్య,నాగరాజు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి నల్లగొండ పర్యటన సందర్భంగా అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

నల్లగొండ బ్యూరో, జూన్ 28 (వార్తా వేదిక సూర్య )

ముఖ్యమంత్రి నల్లగొండ పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడం, నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఐద్వా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు.

ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందిస్తామని చెప్పినా నేటికీ అమలు కాలేదన్నారు.

మహిళలను లక్షాధికారులను చేస్తామని చెప్పిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. చదువుకున్న ప్రతి విద్యార్థినికి స్కూటీలు ఇస్తామని చెప్పిన హామీ కూడా ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. మహిళల సంక్షేమం పేరుతో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును గౌరవించాలని పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు.

## 12 వ బెటాలియన్ అన్నే పర్తి లో పల్స్ పోలియో

నల్లగొండ బ్యూరో, జూన్ 28 (వార్తా వేదిక సూర్య )

12 వ బెటాలియన్ అన్నెపర్తి లో యూనిట్ హాస్పిటల్స్ ఆధ్వరయంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ మాట్లాడుతూ.. చుట్టు పక్కల పరిది లో వున్న గ్రామల 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేందుకు అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి అర్హత గల చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సిబ్బందికి సూచించారు.

ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ అందించడం ద్వారా భవిష్యత్ తరాలను పోలియో వ్యాధి నుంచి రక్షించవచ్చని, అర్హత గల ఒక్క చిన్నారిని కూడా వదలకుండా పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెట్స్ నర్సింగ్ వెంకన్న, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను అణచలేరు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



నల్లగొండ బ్యూరో, జూన్ 28 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నల్గొండ జిల్లాలో ఉన్న సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటీ శంకర్ ను జి.భీమనపల్లి లో హౌస్ అరెస్టు చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ..విప్లవాలకిల్లా ఉద్యమాల గడ్డ నల్లగొండ జిల్లాలో అడుగుపెట్టాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భయపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య రంగ సమస్యలు పరిష్కరించకుండా పాఠశాలలు ప్రారంభమైన జూన్ నెల పూర్తిగా వస్తున్న ఇప్పటివరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫామ్ లు అందించలేదు హైకోర్టు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని మోటికాయలు వేసిన ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్లే ఉందని అన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు కట్టించాలని సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్ వివరాలు అని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని హెచ్చరించారు. వీటన్ని సమస్యలకు సమాధానం చెప్పలేక నల్గొండ జిల్లా వ్యాప్తంగా నల్లగొండ దేవరకొండ, మిర్యాలగూడ ,హాలియా, నకిరేకల్, చిట్యాల లో ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని ఎక్కడెక్కడ అరెస్టు చేయడానికి ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. బిఆర్ యస్ ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి ఇలానే ముందు అరెస్టు చేయడంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిసిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అక్రమ కేసులు అక్రమ అరెస్టు లు చేస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం కాలగర్భంలో కలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దమ్ము ధైర్యం ఉంటే తక్షణమే విద్య రంగ సమస్యలన్నిటిని పరిష్కరించాలని లేనిపక్షంలో తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు నల్గొండ జిల్లా వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు విడుదల చేయాలని చెప్పేసి డిమాండ్ చేశారు.

## గుడిపల్లి గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు

### గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

దేవరకొండ జూన్ 28 (వార్తా వేదిక సూర్య):-



గుడిపల్లి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న స్థానిక సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ప్రియాంక బిఎల్ఓ అలివేలు ఆశ వర్కర్లు మరియు మాజీ వైస్ ఎంపీపీ ఆర్వెపల్లి సరిత నరసింహా వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ కత్తుల రమేష్ హెల్తు అసిస్టెంట్ గోవింద్ మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్‌తో పాటు జిల్లా నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : డివైఎఫ్ఐ

నల్లగొండ బ్యూరో, జూన్ 28 (వార్తా వేదిక సూర్య )




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేస్తున్న డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్,జిల్లా వ్యాప్తంగా పలువురు డివైఎఫ్ఐ నాయకులను పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్య దేశంలో నిరుద్యోగ యువత తరపున ఉద్యోగాల కోసం ప్రశ్నించడం నేరం కాదు. ఉద్యోగాల కోసం పోరాడుతున్న యువజన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజల సమస్యలను వినాల్సిన ప్రభుత్వం, ప్రశ్నించే గొంతులను అణిచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న నేపథ్యంలో వాటిని వెంటనే భర్తీ చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు న్యాయం చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. ఉద్యోగాల కోసం పోరాడుతున్న నాయకులపై అక్రమ అరెస్టులు, నిర్బంధాలు వెంటనే నిలిపివేయాలని, అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# ప్రజా పాలన కాదు.. నిర్బంధ పాలన

### సీఎం పర్యటనకు ముందు సీపీఐ(ఎం) నాయకుల అరెస్టులను ఖండిస్తూ నిరసన ప్రదర్శన

### అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం నాయకులను బేషరతుగా విడుదల చేయాలి :సిపిఎం డిమాండ్




నల్లగొండ బ్యూరో, జూన్ 28 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.నర్సిరెడ్డి ఖండించారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిపిఎం దొడ్డి కొమరయ్య భవన్ నుండి సుభాష్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి,మంత్రుల పర్యటన సందర్భంగా అన్ని జిల్లాల్లో సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. మేము అధికారంలోకి వస్తే ముందస్తు అరెస్టులు చెయ్యం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ నేడు అదే చేస్తుందని విమర్శించారు. నిర్బంధాల ద్వారా ప్రజా ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ముఖ్యమంత్రిని కలిసి ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసేందుకు సమయం కోరిన నాయకులను గృహ నిర్బంధం చేయడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం ప్రజల గొంతు వినకుండా నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని, ఇది ప్రజా పాలన కాదని, నిర్బంధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ముందస్తుగా అరెస్టు చేసిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, దండంపల్లి సత్తయ్య, వి మధుసూదన్ రెడ్డి, ఔట రవీందర్ గార్లతోపాటు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసిన వారిని వెంటనే భేషరతుగా విడుదల చేసి, ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుమ్మల పద్మ, గాధ నరసింహ, భీమగాని గణేష్, బొల్లు రవీంద్ర కుమార్, సల్వాజు సైదాచారి, గౌరీదేవి మధు, గంజి రాజేష్, తెలకపల్లి శ్రీనివాస్, శివ సిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

Follow:

|| సోమవారం ||
జూన్ 29, 2026
సంపుటి : 2, | సంచిక : 40

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# కేటీఆర్ అహంకారానికి ప్రజల బుద్ధి చెప్తారు

- సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదు
- సీఎం పై కేటీఆర్ చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు: దేప భాస్కర్ రెడ్డి





**మహేశ్వరం జూన్ 28 వార్త వేదిక సూర్య** ప్రజల మద్దతుతో నడుస్తున్న రేవంత్ రెడ్డి, ప్రజా ప్రభుత్వాన్ని చూసి కేటీఆర్, ఓర్వలేకపోతున్నారు,- 420 అబద్ధాలతో పదేళ్ళ రాష్ట్రాన్ని ఆగం చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది రేవంత్ రెడ్డి, నాయకత్వంలో తెలంగాణలో రైతురాజ్యం.. కేటీఆర్, అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు.మహేశ్వరంలో బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో , కేటీఆర్, విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చి అనంతరం మహేశ్వరంలో కేటీఆర్ స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై దహనం చేసి తమ నిరసనను ఉద్ధృతం చేశారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ..తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తూ, పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ప్రజా నాయకుడు సీఎంరేవంత్ రెడ్డి, ని విమర్శించే నైతిక అర్హత కేటీఆర్కు లేదన్నారు.నాడు 420 అబద్ధాలతో రైతులను నమ్మించి, అధికారంలోకి వచ్చాక కనీసం సకాలంలో యూరియా కూడా ఇవ్వకుండా రైతులను రోడ్లపై నిలబెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ధ్వజమెత్తారు.

కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తుంటే చూసి ఓర్వలేక కేటీఆర్ అసూయతో రగిలిపోతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి, వెనుక కోట్లాది తెలంగాణ ప్రజల ఆశీస్సులు ఉన్నాయి. కేటీఆర్,తన అల్లుడికి, తమ్ముడికి ఫార్మా భూములు ఇచ్చుకోవడానికి ఇది బీఆర్ఎస్ జాగీరు కాదు, ఇక్కడ చట్టం ఉంది, న్యాయం ఉ ంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతవరకు ఇలాంటి దోపిడీలను సాగనివ్వదు" అని దేప భాస్కర్ రెడ్డి, స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లాలో 17,000 కంపెనీలు వచ్చాయని, రాష్ట్రంలో 24,000 కంపెనీల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారే.. ఆ లెక్కలు ఎక్కడ? స్థానిక యువతకు వచ్చిన ఉ ద్యోగాలెన్నో శ్వేతపత్రం విడుదల చేయగలరా?ఎకరం భూమి ధర రూ. 10 కోట్లు పలుకుతుంటే, రైతులకు కేవలం రూ. 1 కోటి మాత్రమే ఇస్తామంటూ రైతులను నష్టపరిచేలా గతంలో వ్యవహరించింది ఎవరు? ఇప్పుడు రైతుల పక్షపాతిలా నటిస్తున్నది ఎవరిని మోసం చేయడానికిగత పదేళ్ల అహంకార పాలనకు స్వస్తి పలికి, సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న తెలంగాణ ప్రజలపై మళ్లీ విషం చిమ్మాలని చూస్తే మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు కేటీఆర్,కు తగిన బుద్ధి చెబుతారని దేప భాస్కర్ రెడ్డి, హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్, పున్నా గణేష్, ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సామిడీ గోపాల్ రెడ్డి, ఆవుల యాదయ్య,సరికొండ బ్రదర్స్, ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, మల్లేష్, రాజు నాయక్, అల్లే కుమార్,ధనరాజ్ గౌడ్, ముప్పిడి లింగస్వామి గౌడ్, ప్రవీణ్, రాఘవేంద్ర రెడ్డి, రఘుపతి, పాండు నాయక్, జహంగీర్,యూసఫ్ ఖాద్రి, మన్న రవి కుమార్,సమత, అమృత నాయుడు,అరుణ, పద్మలి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# మోత్కూరులో పల్స్ పోలియో 95 % నమోదు



**మోత్కూరు, జూన్ 28 ( వార్త వేదిక సూర్య):** పోలియో రహితకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పి హెచ్ సి డాక్టర్ నిరోష అన్నారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో తమ సిబ్బందితో 0 బి5 పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 1647 మంది చిన్నారులకు 1567 .వేశామని 95% పల్స్ పోలియో నమోదు చేశామన్నారు. ఆయా కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, సూపర్ వైజర్లు యాకయ్య, ఊర్మిళ ఆసుపత్రికి సిబ్బంది మధు, స్వాతి, వెంకన్న ,సైదమ్మ ఆశ వర్కర్ రహీం బీ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జూన్ 28, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా

ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో 0--5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్, డా. మనోహర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ, "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధి బారిన పడకుండా, అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చని తెలిపారు. గ్రామంలోని తల్లిదండ్రులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. పావని, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, పరకాల మమత, సూపర్వైజర్ మరియా, వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి, కూరెళ్ళ అనిల్, ఆశా వర్కర్లు కనుగొంటి అలివేలు, రచమళ్ళ సరిత, శిరీష, పద్మ, నీడ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కనుగొంటి శ్రీశైలం, ఉగ్గే నరేష్, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం ద్వారా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలనే లక్ష్యంతో ఇలాంటి ప్రజారోగ్య కార్యక్రమాలకు అందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.



# పేదల ఇండ్లు కూల్చి వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- యానాల దామోదర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి



**వలిగొండ, జూన్ 28 (వార్తావేదిక సూర్య) :** వలిగొండ మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ -సిపిఐ మండల సమితి సమావేశం కామ్రేడ్ సల్వాది రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అనేకమైన ప్రజా సమస్యలు చాలా పేరుకు పోతున్నాయి. పేదలు వేసుకున్న గుడిసెలు కూలగొడుతున్న ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం వద్ద కొనుగోళ్లలో జాప్యం, సన్నాళ్లకు బోనస్ లేదు , రైతు బంధు లేదు, సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలను గుర్తించి వారికి ఇండ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎలగందుల అంజయ్య, మండల కౌన్సిల్ సభ్యులు పోలేపాక యాదయ్య, బాలగోని సత్యనారాయణ, పులి పలుపుల మల్లేశం, కట్ల యాదగిరి, బత్తుల బిక్షపతి, కొయ్యగూర రాముల్లు, మారోజు నరసింహాచారి, సలిగంజి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగడప పాల సంఘం.చైర్మెన్ గా యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

**మోత్కూరు, జూన్ 28 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప పాల సంఘం నూతన కమిటీ చైర్మెన్ గా పెద్దబోయిన యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. డైరెక్టర్లుగా దొంతరబోయిన శ్రీనివాస్, పసునూరి రాంరెడ్డి , సదుల యాదగిరి స్వామి, లోడంగి నర్సయ్య, కొప్పుల సుధాకర్ రెడ్డి, ఎర్రవెల్లి మల్లమ్మ, కొమ్ము కొమురయ్య,అన్నెబోయిన నర్సయ్య, పసునూరి బిక్షం రెడ్డి లను ఎన్నుకున్నట్లు నూతన చైర్మెన్ యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



# మిత్ర యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**మోత్కూరు, జూన్ 28 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మిత్ర యూత్ అసోసియేషన్ 27వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను సన్మానించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులుగా బత్తిని శ్రీశైలం గౌడ్ ఉపాధ్యక్షులుగా తాడూరు నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పయ్యాంల శ్రీను, కోశాధికారిగా ఏలే నగేష్, సహాయ కార్యదర్శులుగా బుర్ర రవి గౌడ్ , మోత్కూరు ప్రదీప్శర్మ,కట్టెకోల మహేష్, ప్రచార కార్యదర్శులుగా ఎడ్ల నాగరాజు, ఇక్కిరి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా పురుగుల వెంకన్న, కనుకు సత్యం, పిట్టల బాలయ్య, గుండు ఆంజనేయులు, జెల్ది శ్రీను, కొయ్యలకారి వెంకన్న, గొడిశాల శ్రీను,ఎరుకల నర్సయ్య, వాసం ప్రసాద్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మాజీ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మిత్ర.యూత్ అసోసియేషన్ సభ్యులు కొణతం మల్లేష్,కొయ్యలకారి నవీన్, జంగ సతీష్,పోతరబోయిన నగేష్, శంకర్, బైరు వెంకన్న, షబ్బీర్, కనుకు రాజు,పాండు, వెంకన్న, ఎడ్ల భీముడు, సతీష్, ఉపేంద్రాచారి,అనిల్, శివమల్లేష్, శేఖర్, నర్సింహ, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



# 12వ వార్డులో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ



**మోత్కూరు, జూన్ 28 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక 12 వార్డు కౌన్సిలర్ మెంట రమణ నాగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని 0బి5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మెంట రమణ నాగేష్ మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రులు తమ 0బి5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకొని చిన్నారులను పోలియోతో పాటు ఇతర అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ సిబ్బంది, వార్డు ప్రజలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- కల్వకోల్ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



**మహేశ్వరం జూన్ 28 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కల్వకోలు గ్రామంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ,మాట్లాడుతూ.... , పోలియో అనేది పిల్లల్లో శాశ్వత వైకల్యానికి కారణమయ్యే ప్రమాదకర వ్యాధి అని తెలిపారు. పోలియోను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పిల్లల ఆరోగ్య రక్షణలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని, గ్రామంలో ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్ బక్కని రవి మాదిగ ఆయమ్మ బక్కని మమత, అంగన్వాడి టీచర్ సంతోష, ఎర్ర నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

8 యాదాద్రి భువనగిరి GENERAL NEWS
https://epaper.vaarthavedhikasurya.com

www.vaarthavedhikasurya.com
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

|| సోమవారం ||
జూన్ 29, 2026
సంపుటి : 2, | సంచిక : 40

Follow:




## చిన్న పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

**మహేశ్వరం జూన్ 28 వార్త వేదిక సూర్య** ఆరోగ్య శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆద్వర్యములో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా హాజరైన సర్పంచ్ మునగపాటి నవీన్ , గ్రామములోని 0నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమును ప్రారంబించరు . అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామాన్ని ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉంది. అందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మన గ్రామ పంచాయతీ పరిధిలోని హెల్త్ సబ్ సెంటర్ నందు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, పోలియో అనేది ఒక మహమ్మారి. గతములో ఇది వస్తే పిల్లలు జీవితాంతం అంగవైకల్యంతో బాధపడాల్సి వచ్చేదని, గతం నుండి మన దేశం ఎంతో శ్రమించి పోలియో రహిత భారతదేశాన్ని సాధించింది. కానీ, ఈ మహమ్మారి మళ్లీ తలెత్తకుండా ఉండాలంటే.. మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ప్రతి బిడ్డకూ రక్షణ కవచాన్ని అందించాలి. ఇందుకు గాను గ్రామములోని ప్రతి తల్లిదండ్రులు తప్పకుండ 0నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని మరియు మీ ఇంట్లోనే కాకుండా, మీ చుట్టుపక్కల ఉన్న చిన్న పిల్లల తల్లిదండ్రులకు ఎవరికైనా తెలియకపోతే వారు పోలియో చుక్కలు వేయించుకునే విధముగా అవగాహన కల్పించాలని ,మన ఊరిలో ఒక్కరు కూడా మిగలకుండా, 100% పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన గ్రామాన్ని ఆరోగ్యవంతమైన గ్రామంగా మార్చుకుందామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు చిన్న పిల్లల తల్లిదండ్రులు పాల్గొనరు,





## నిండు జీవితానికి రెండు చుక్కలు, సుంకి శాలలో పల్స్ పోలియో



వలిగొండ: జూన్ 28 (వార్తా వేదిక సూర్య) :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలని, ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ జగన్, ఆశా వరలక్ష్మి ,మొగిలి పాక కవిత, గంధ మల్ల సునీత, ఈర్ల పల్లి భావన, రాగీరు స్పందన గౌడ్, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార సమరభేరి సభను విజయవంతం చేయాలి

**- టి.ఆర్.పి రాష్ట ప్రధాన కార్యదర్శి జానయ్య యాదవ్**

**మోత్కూరు, జూన్ 28 ( వార్త వేదిక సూర్య):** జూలై 5 భువనగిరి జిల్లా కేంద్రంలో తలపెట్టిన రాజ్యాధికార సమరబేరి సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాజ్యాధికార సమరబేరి వాల్ పోస్టర్ ను ఆ పార్టీ జిల్లా మండల నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల సమస్యలపై చర్చించేందుకే ఈ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్రం దాదాపు 80 ఏళ్లు కావొస్తున్న బీసీలు ఇంకా పేదరికం ఆకలి,నిరుద్యోగం,నయవంచిన దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులాల మోచేతిలో బీసీలు ఇంకా మోస పోతున్నారన్నారు., రానున్నరోజుల్లో రాష్ట్రంలో బీసీలే రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని. తెలిపారు. 5న జరిగే ఈ సభకు ఎస్సీ ఎస్టీ బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ బందారపు నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్, జిల్లా మహిళ అధ్యక్షురాలు పటేల్ వనజ, కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, రాష్ట్ర నాయకులు బత్తిని మీనా, చింతకింది ఉషారాణి పసల రోజారాణి, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, దప్పు యాదగిరి, జిల్లా, మండల నాయకులు కలిమెల నర్సయ్య,మేడబోయిన యాదగిరి ,గొలుసుల శ్రీనివాస్,



రఘువర్ధన్,,ఎలిమినేటి బుచ్చయ్య,నామాల నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**మోత్కూరు, జూన్ 28 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామానికి చెందిన రాధారపు మల్లయ్య కు ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రీవంగా గాయపడ్డారు. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లయ్య నాచారంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన 21000 రూపాయల చెక్కును హైదరాబాద్ లోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో ఆదివారం మల్లయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపోగుల వెంకటేష్ స్థానికులు లోతుకుంట అనిల్ కుమార్, బత్తిని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**సంగారెడ్డి, వార్త వేదిక సూర్య జూన్ 28:** సంగారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా పోలియో బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వే బృందాల ద్వారా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,137 పోలియో బూత్‌లలో ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి తొలి రోజు మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు.జిల్లాలోని 1,80,405 మంది 0--5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1,583 మంది ఏఎన్ఎంలు, 904 మంది ఆశా కార్యకర్తలు, 1,505 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 625 మంది ఇతర వాలంటీర్లు, 6 మంది ప్రోగ్రామ్ అధికారులు పాల్గొంటున్నట్లు వివరించారు.వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ బస్తీలు, కొత్త కాలనీలు, గిరిజన ప్రాంతాల్లో నివసించే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ మరోసారి వేయించడం ద్వారా పూర్తి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, మున్సిపల్ కౌన్సిలర్లు సంగీత మహేష్ ముదిరాజ్, రవీందర్ నాయక్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**మోత్కూరు, జూన్ 28 ( వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్.ఐ.ఆర్ లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్ అన్నారు. ఆదివారం 7వ,వార్డుపరిధిలో ఇంటింటికి ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ఎన్యూమారేషన్ పారాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిపిఓ జగన్, స్థానికులు మహ్మద్ షాకీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## 5 లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు ప్రతి ఒక్కరూ వేయించాలి





**మోత్కూరు, జూన్ 28 ( వార్త వేదిక సూర్య):** భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ 0బి5 లోపు సంవత్సరాల ఉన్న తమ చిన్నారులకు పల్స్ పోలియో వేయించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మెన్. పల్లెర్ల వెంకన్న గుప్తా"లు కోరారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం,6వ వార్డులో పి. హెచ్. సి. సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 0బి5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో సోకకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, పీ. హెచ్.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**